తెలుగు దినపత్రిక
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్త పత్రిక
20-09-2026
ఆదివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 222
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

## కొత్త గేట్‌వేగా మామునూరు



- విమానాశ్రయానికి పేరు సూచించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- మూడు ప్యాకేజీలుగా నిర్మాణ పనులు చేపట్టేందుకు ఏఏఐ నిర్ణయం
- ఇప్పటికే రెండు ప్యాకేజీలకు టెండర్ల ప్రక్రియ పూర్తి
- భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయింపు
- పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలకు కొత్త అవకాశాలు
- పర్యావరణ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి

2

3

### మరిన్ని ఆకర్షణీయమైన రంగుల్లో యూనిఫాం



# 440 ఎకరాల లెక్కలేంటి?

- కేసీఆర్ కుటుంబానికి 9 జిల్లాల్లో 31 గ్రామాల్లో భూములున్నట్లు రేవంత్ వెల్లడి
- కేసీఆర్ దంపతుల పేరిట 67.13 ఎకరాలు ఉన్నట్లు అసెంబ్లీలో ప్రస్తావన
- కేటీఆర్ కుటుంబ సభ్యుల పేరిట 123.19 ఎకరాలు ఉన్నట్లు సీఎం ప్రకటన
- మొత్తం భూములపై సీలింగ్ చట్టం వర్తింపుపై రేవంత్ ప్రశ్నలు
- భూముల వివరాలు, కొనుగోళ్లపై బీఆర్ఎస్ నుంచి స్పష్టత కోరుతున్న కాంగ్రెస్

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ కుటుంబ భూముల వ్యవహారం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట రాష్ట్రంలోని 9 జిల్లాలు, 24 మండలాలు, 31 గ్రామాల్లో కలిపి సుమారు 440 ఎకరాల భూములు ఉన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వెల్లడించారు. సెప్టెంబర్ 16న 22ఏ భూముల అంశంపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన ఈ వివరాలను ప్రస్తావించారు. అయితే ఇవి ముఖ్యమంత్రి అసెంబ్లీలో చేసిన ఆరోపణలు, అధికారిక రికార్డుల ఆధారంగా ప్రభుత్వం పేర్కొన్న

మిగతా 2వ పేజీలో..

## 50 మంది రైతులకు నోటీసులు

- 21న ఆధారాలతో రావాలని తహసీల్దార్ ఆదేశం
- ఎర్రవల్లిలో కేసీఆర్ ఫామ్‌హౌస్ భూముల సర్వే
- సర్వే నంబర్ 325 భూములపై తీవ్ర ఉత్కంఠ

2

## ఇక ప్రజాక్షేత్రంలోనే పరీక్ష

- బీఆర్ఎస్‌కు ఖైరతాబాద్ ఉప ఎన్నిక సవాల్
- కోర్టులో గెలిచినా ఎన్నికల్లో నిలబడాల్సిన పరిస్థితి
- ఓడితే కేడర్‌లో నైరాశ్యం పెరిగే అవకాశం
- అధికార కాంగ్రెస్‌కు ఉప ఎన్నిక విజయం బూస్ట్
- హైకోర్టు తీర్పు రాజకీయ ప్రభావం ఎన్నికల ఫలితంపైనే

3



## సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్



- హైకోర్టు అనర్హత తీర్పుపై అప్పీల్
- ఉత్తర్వుల అమలుపై స్టే కోరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే
- పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో అనర్హత వేటు
- ఖైరతాబాద్ స్థానాన్ని ఖాళీగా ప్రకటించిన హైకోర్టు
- తీర్పుతో ఉప ఎన్నికకు తెరలేచిన పరిస్థితి

3



## గడిచిన 32 నెలల్లో 71,011 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు

- రూ.828.99 కోట్ల భారీ వ్యయం
- విద్యుత్ మౌలిక వసతుల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట
- పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు
- కొత్త కాలనీలు, పట్టణ విస్తరణకు అనుగుణంగా స్థిరమైన వోల్టేజ్‌తో భద్రత కల్పిస్తున్న విద్యుత్ శాఖ

**తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

విద్యుత్ శాఖలో వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ విద్యుత్ రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, అందుకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ విస్తృత స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా 2023 డిసెంబర్ 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు గల 32 నెలల కాలంలో టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో మొత్తం 71,011 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయగా, ఇందుకు ప్రభుత్వం రూ.828.99 కోట్లు వ్యయం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, గృహ, వాణిజ్య మరియు పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ డిమాండ్ నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులకు నాణ్యమైన మరియు విశ్వసనీయ విద్యుత్ సరఫరా

మిగతా 2వ పేజీలో..

## ధరణితో పేద రైతులకు తీవ్ర నష్టం



- భూ హక్కుల రికార్డుల్లో మార్పులతో రైతులకు ఇబ్బందులు
- పాత పత్రాలు లేక హక్కులు నిరూపించుకోలేని పరిస్థితి
- తరతరాలుగా సాగు చేస్తున్న కుటుంబాలకు సమస్యలు
- దేవాలయ భూముల కబ్జాలపైనా ఆరోపణలు
- ధరణి సమస్యల పరిష్కారానికి భూ భారతి వ్యవస్థ మల్కాజిగిరి ఎంపీ ఈటల

2



## 'క్యూర్' లో 21వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పూర్తి

- నెలాఖరులోగా లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలి
- దాదాపు 9వేల మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- కలెక్టర్లతో రెవెన్యూ మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్

2



## ఎల్‌నినో కాదు.. కాంగ్రెస్ వైఫల్యమే

- రాష్ట్రంలో మానవ నిర్మిత కరువు పరిస్థితులు
- అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ తప్పుడు గణాంకాలు చెప్పారని ఆరోపణ
- శ్రీశైలం నీటిపై లెక్కలు చెప్పాలని డిమాండ్
- నీళ్లు ఉన్నా కల్వకుర్తి మోటార్లు నడపడం లేదని విమర్శ
- రైతుల సమస్యలు పట్టించుకోకుండా రాజకీయాలకే ప్రాధాన్యం మాజీ మంత్రి హరీశ్‌రావు

2



3

## అక్టోబర్ 9న ఆర్టీసీ ఎన్నికలు

## 2047 లక్ష్యం.. యువతే కీలకం

- అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దడంలో యువత భాగస్వామ్యం అవసరం
- ఎఫ్‌టీఏలతో కొత్త మార్కెట్లు.. యువతకు ఉద్యోగ, కెరీర్ అవకాశాలు
- ఇప్పటివరకు 40 దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు
- బ్రిక్స్ భాగస్వామ్యంలో యువత, పారిశ్రామికవేత్తలు చురుగ్గా ఉండాలి

8



## 50 మంది రైతులకు నోటీసులు

**మర్కుక్, (సిరి న్యూస్) :**

మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిధిలోని భూములపై రెవెన్యూ అధికారులు చేపట్టిన సర్వే నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయం రైతులకు అధికారికంగా నోటీసులు జారీ చేసింది. రెండు రోజుల నుంచి నాలుగు బృందాలుగా సర్వేయర్లు 388 ఎకరాల విస్తీర్ణంలో సర్వే చేస్తున్న విషయం తెలిసిందే. శనివారం మూడో రోజు శివర్ వెంకటాపూర్ శివారులో సర్వేయర్లు సర్వే నిర్వహించారు. అయితే ఈ సర్వేకు సంబంధించి తాజాగా మర్కుక్ తహసీల్దార్ కార్యాలయం నుంచి నోటీసు విడుదలైంది.ఈ సందర్భంగా ప్రభుత్వ భూములు మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామం సర్వే నం.325లో గల గైరాన్ ప్రభుత్వ భూమి,విస్తీర్ణం 388.05 గుంటలు సమగ్ర సర్వే నిర్వహించేందుకు సంబంధిత పట్టాదారులు, అనుభవదారులు 50 మంది రైతులకు నోటీసులు జారీ చేశారు. జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి ప్రొసీడింగ్స్ నం.A1/516/2026,సర్వే, సరిహద్దుల చట్టం 1923 ప్రకారం మొత్తం 388.05 గుంటల భూమికి సమగ్ర సర్వే నిర్వహిస్తామని నోటీసులో పేర్కొన్నారు. సర్వే నం.325లో ఉన్న రైతులు తమ భూమికి సంబంధించి పహాణీలో ఉన్న పట్టాదారులు, అనుభవదారులు 21న తమ భూమి వద్ద తగిన ఆధారాలతో తప్పనిసరిగా హాజరై తమ హద్దులను సర్వే అధికారులకు తెలపాలని తహసీల్దార్ ఆ నోటీసులో స్పష్టం చేశారు. ఈ నోటీసులతో ఎర్రవల్లిలో సర్వే మరింత ముమ్మరం కానుంది.

# 440 ఎకరాల లెక్కలేంటి?

**మొదటిపేజీ తరువాయి**

లెక్కలుగా చూడాలి భూములపై అక్రమత తుది విచారణలోనే తేలాల్సి ఉంటుంది.

**కేసీఆర్ కుటుంబం పేర్లపై ఎంత భూమి?**

రేవంత్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం కేసీఆర్, ఆయన భార్య శోభ పేరిట 67.13 ఎకరాలు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. కేటీఆర్, ఆయన భార్య, పిల్లల పేరిట కలిపి 123.19 ఎకరాలు ఉన్నట్లు తెలిపారు. ఇందులో కేటీఆర్ పేరిట 49.5 ఎకరాలు, శైలిమ పేరిట 17.5 ఎకరాలు, అలేఖ్య పేరిట 9.38 ఎకరాలు, హిమాన్షు పేరిట 46.3 ఎకరాలు ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే హరీశ్‌రావు కుటుంబ సభ్యుల పేరిట 30.16 ఎకరాలు, కవిత, ఆమె భర్త పేరిట 37.26 ఎకరాలు, జోగినపల్లి సంతోష్‌కుమార్ కుటుంబ సభ్యుల పేరిట 79.20 ఎకరాలు ఉన్నట్లు సీఎం వివరించారు. నవీన్‌కుమార్, కొండల్‌రావు కుటుంబ సభ్యుల పేరిట మరో 101.14 ఎకరాలు ఉన్నట్లు అసెంబ్లీలో వెల్లడించారు. ఈ వివరాలన్నింటినీ కలిపి కుటుంబానికి సంబంధించిన భూముల విస్తీర్ణం సుమారు 440 ఎకరాలుగా ప్రభుత్వం పేర్కొంటోంది.

**2004లో భూములు లేవు..**

**ఇప్పుడు వందల ఎకరాలు ఎలా?**

ఇదే అంశాన్ని కాంగ్రెస్ ప్రధాన రాజకీయ ప్రశ్నగా ముందుకు తీసుకొస్తోంది. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్ పేరిట భూములు లేవని పేర్కొంటూ.. ఆ తర్వాతి కాలంలో కుటుంబ సభ్యుల పేరిట ఇంత పెద్ద మొత్తంలో భూములు ఎలా సమకూరాయనే ప్రశ్నను అధికార పక్షం లేవనెత్తుతోంది. అయితే భూములు ఉండటం మాత్రమే చట్టవిరుద్ధతకు ఆధారం కాదు. అవి ఎప్పుడు కొనుగోలు చేశారు? ఎవరి నుంచి కొనుగోలు చేశారు? కొనుగోళ్లకు నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి? కుటుంబ సభ్యుల మధ్య బదలాయింపులు జరిగాయా? ఆదాయానికి అనుగుణంగానే ఆస్తులు సమకూరాయా? అనే అంశాలపై పత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు, ఆదాయపు పన్ను రికార్డులు పరిశీలించాల్సి ఉంటుంది.

**సీలింగ్ చట్టం చుట్టూ అసలు వివాదం**

భూముల విస్తీర్ణంతో పాటు వ్యవసాయ భూ సీలింగ్ చట్టాన్ని కూడా రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. భార్య, భర్త, అవివాహిత పిల్లలను ఒక యూనిట్‌గా పరిగణించే నిబంధనల ప్రకారం భూమి పరిమితులపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ముఖ్యంగా కేసీఆర్ కుటుంబం పేర్లపై ఉన్న భూములలో అధిక భాగం సీలింగ్ పరిమితిని మించిందని సీఎం వాదించారు.

అయితే ఇక్కడ భూముల స్వభావం, కుటుంబ యూనిట్ నిర్వచనం, భూముల వర్గీకరణ, ఆయా కాలాల్లో అమల్లో ఉన్న చట్టాలు వంటి అంశాలు కీలకం. అందువల్ల కేవలం మొత్తం ఎకరాల సంఖ్య ఆధారంగా భూములన్నీ చట్టవిరుద్ధమని నిర్ధారించలేం.

**ఫాంహౌస్ భూములపై మరో వివాదం**

440 ఎకరాల లెక్కలకు అదనంగా కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ పరిసర భూములపై కూడా ప్రభుత్వం మరో ఆరోపణ చేసింది. ఫాంహౌస్ ప్రాంతంలో 295 ఎకరాల పట్టా భూములతో పాటు 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2017లో భూ రికార్డుల ప్రక్షాళన సమయంలో ఈ భూములు రికార్డుల్లో మార్పులకు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. దీనిపై 30 రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు వార్తా నివేదికలు పేర్కొన్నాయి. ఇక్కడ కూడా 440 ఎకరాల కుటుంబ భూముల లెక్కను, ఫాంహౌస్‌కు సంబంధించిన 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఆరోపణను వేర్వేరు అంశాలుగా చూడాల్సి ఉంటుంది.

**బీఆర్ఎస్ నుంచి ఏం సమాధానం వస్తుంది?**

ఇప్పటివరకు ఈ అంశంపై బీఆర్ఎస్ రాజకీయంగా ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తోంది. అయితే 440 ఎకరాల లెక్కలపై అసలు చర్చ భూముల యాజమాన్యం, కొనుగోలు తేదీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఆదాయ వనరులు, సీలింగ్ నిబంధనలకు సంబంధించిన ఆధారాల చుట్టూనే తిరగనుంది. ప్రభుత్వం కూడా ఈ వ్యవహారాన్ని కేవలం రాజకీయ ఆరోపణల స్థాయిలో కాకుండా విచారణకు తీసుకెళ్తున్నట్లు ప్రకటించింది. ధరణి, 22ఏ భూములు, కుటుంబ సభ్యుల భూములపై వచ్చిన అంశాలను స్పెషల్ ఎంక్వైరీ టీమ్‌కు అప్పగిస్తున్నట్లు రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. అంతిమంగా 440 ఎకరాల వ్యవహారంలో అసలు ప్రశ్న భూములు ఎవరి పేర్లలో ఉన్నాయన్నదొక్కటే కాదు. అవి ఎలా సమకూరాయి, వాటి కొనుగోళ్లు చట్టబద్ధంగా జరిగాయా, సీలింగ్ నిబంధనలు ఉల్లంఘించారా, రికార్డుల్లో ఏమైనా అక్రమ మార్పులు జరిగాయా అన్నదే కీలకం. ప్రభుత్వం ప్రకటించిన విచారణలో వెలువడే పత్రాలు, ఆధారాల ఆధారంగానే ఈ ఆరోపణలకు పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఎల్‌నినో కాదు.. కాంగ్రెస్ వైఫల్యమే

- రాష్ట్రంలో మానవ నిర్మిత కరువు పరిస్థితులు
- అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ తప్పుడు గణాంకాలు చెప్పారని ఆరోపణ
- శ్రీశైలం నీటిపై లెక్కలు చెప్పాలని డిమాండ్
- నీళ్లు ఉన్నా కల్వకుర్తి మోటార్లు నడపడం లేదని విమర్శ
- రైతుల సమస్యలు పట్టించుకోకుండా రాజకీయాలకే ప్రాధాన్యం
- మాజీ మంత్రి హరీశ్‌రావు




**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

తెలంగాణలో నెలకొన్న నీటి కొరతకు ఎల్‌నినో పరిస్థితులు కారణం కాదని.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. శాసనసభలో సాగునీరు, ఎల్‌నినో పరిస్థితులపై జరిగిన చర్చను ప్రస్తావిస్తూ మీడియా సమావేశంలో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్‌తో కలిసి తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన బాధ్యతాయుతమైన నాయకుడిగా తాను చెప్పే అంశాలను ఆధారాలతో నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

**శ్రీశైలం నీటిపై లెక్కలేంటి?**

కృష్ణా జలాల వినియోగంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీలో తప్పుడు గణాంకాలు చెప్పారని హరీశ్‌రావు విమర్శించారు. శ్రీశైలం నుంచి తెలంగాణ 80 టీఎంసీలకు పైగా నీటిని వినియోగించిందన్న వాదనను ఆయన ఖండించారు. శ్రీశైలం నుంచి నీటిని ఎత్తిపోసేందుకు కల్వకుర్తి ఎత్తిపోతల పథకమే మార్గమని, అక్కడ కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే ఎత్తినప్పుడు మిగతా నీరు ఎక్కడ వినియోగించారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.

**నీళ్లు ఉన్నా తోడుకోలేదని ఆరోపణ**

కృష్ణా నదిలో తెలంగాణకు దక్కిన నీటి వాటాను వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. శ్రీశైలంలో నీటి లభ్యత ఉన్నప్పటికీ కల్వకుర్తి వద్ద ఐదు మోటార్లకు గాను రెండింటినే నడుపుతున్నారని అన్నారు. నీళ్లు ఉన్నా ఎత్తిపోసుకోలేని పరిస్థితికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు. రైతుల పంటలకు నీరందించడంపై దృష్టి పెట్టకుండా సమస్యను ఎల్‌నినో, ప్రకృతి వైపరీత్యాలపై నెట్టివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

**రైతులను ఆదుకోవాలని డిమాండ్**

తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇంత తక్కువ స్థాయిలో నీటి వినియోగం జరగడం ఇదే తొలిసారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రతిపక్షాలపై రాజకీయ విమర్శలు, కుట్రలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. ఎండిపోతున్న పంటలు, ఇబ్బందులు పడుతున్న రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని తక్షణమే సాగునీటి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ధరణితో పేద రైతులకు తీవ్ర నష్టం

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల పేద రైతులు తీవ్రంగా నష్టపోయారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎన్టీవీతో మాట్లాడుతూ.. ధరణి అమల్లోకి వచ్చిన సమయంలో భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. అయితే ఆచరణలో అనేక మంది రైతులు భూ హక్కులు, రికార్డుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.

**కాస్తు, అనుభవదారి**
**వివరాలు తొలగించడంతో..**

ధరణి పోర్టల్‌లో భూమిపై హక్కుదారు, సాగుదారు వివరాలను తెలిపే 'కాస్తు', 'అనుభవదారి' కాలమ్స్‌ను తొలగించడంతో అసలైన సాగుదారులకు సమస్యలు ఏర్పడ్డాయని ఈటల అన్నారు. తరతరాలుగా ఒకే భూమిని సాగు చేస్తున్న పేద రైతుల వద్ద సేల్ డీడ్లు వంటి పత్రాలు లేకపోవడంతో తమ హక్కులను నిరూపించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. రికార్డుల్లో మార్పులు, పాత వివరాలు అందుబాటులో లేకపోవడం వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆరోపించారు.

**పత్రాలు లేక హక్కులు కాపాడుకోలేని పరిస్థితి**

గతంలో దొరల వద్ద పనిచేసి, వారి నుంచి తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసి ఏళ్ల తరబడి సాగు చేస్తున్న కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఈటల తెలిపారు. సాగులో ఉన్న భూమిపై హక్కు ఉన్నప్పటికీ అందుకు సంబంధించిన పత్రాలు లేకపోవడంతో వాటిని కాపాడుకోవడం కష్టంగా మారిందన్నారు. దేవాలయ భూముల విషయంలోనూ అక్రమాలు, కబ్జాలు జరిగాయని ఆరోపించారు.

**మంత్రిగా ఉన్నప్పుడే ఆందోళన**

ధరణి విధానం అమల్లోకి వచ్చిన సమయంలోనే దీని వల్ల ఎదురయ్యే సమస్యలపై తాను ఆందోళన వ్యక్తం చేశానని ఈటల రాజేందర్ తెలిపారు. తాను మంత్రిగా ఉన్నప్పుడే పేద రైతులకు నష్టం జరిగే అవకాశం ఉందని గుర్తించినట్లు చెప్పారు. భూమి పేద రైతులకు కేవలం ఆస్తి కాదని, తరతరాలుగా జీవనాధారంగా ఉందని పేర్కొన్నారు.

**భూ భారతి నేపథ్యంలో మళ్లీ చర్చ**

ధరణి స్థానంలో ప్రస్తుతం భూ భారతి వ్యవస్థ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో భూ సమస్యలు మరోసారి చర్చకు వచ్చాయి. ధరణి కారణంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు ఇప్పటికే వెల్లడించింది. ఈ నేపథ్యంలో పేద రైతుల భూ హక్కులు, పాత రెవెన్యూ రికార్డులు, సాగుదారుల వివరాలపై ఈటల చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



## ఘోర రోడ్డు ప్రమాదం

- ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతి

**హైదరాబాద్, (సిరి న్యూస్) :**

హైదరాబాద్ శివారు శంషాబాద్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పాలమాకుల వద్ద వేగంగా వెళ్తున్న ఇన్నోవా కారు అదుపుతప్పి కల్వర్ట్ ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతిచెందారు. మరొకరు గాయపడ్డారు. మృతులను వ్యాపారవేత్త కేతావత్ లింబ్య (54), కేతావత్ జమున (45), కత్రావత్ మాన్సింగ్ (48), కేతావత్ వాస్రం (45)గా గుర్తించారు. వీరంతా తమ స్వగ్రామమైన మహబూబ్నగర్ జిల్లా నవాబ్ పేట మండలం మెట్టుగడ్డతండా నుంచి హైదరాబాద్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ అశోక్ తీవ్రంగా గాయపడ్డారు. కాగా, సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ప్రమాదానికి అతి వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణమని అనుమానిస్తున్నారు.

## 'క్యూర్' లో 21వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పూర్తి

- నెలాఖరులోగా లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలి
- దాదాపు 9వేల మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- కలెక్టర్లతో రెవెన్యూ మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్) :**

గత ప్రభుత్వం మొండిగోడలతో అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు పూర్తి చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆ ఇళ్లను తామెందుకు పూర్తి చేయాలన్న భేషజాలకు పోకుండా ఒక్క క్యూర్ పరిధిలోని 26 ప్రాంతాల్లో 21వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేశామని ప్రకటించారు. సచివాలయంలోని తన కార్యాలయం నుంచి రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, వాటర్‌వర్క్స్, విద్యుత్ అధికారులతో హౌసింగ్ సెక్రటరీ వి.పి గౌతమ్‌తో కలిసి మంత్రి శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఈనెల 30లోగా యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి పారదర్శకంగా డ్రా పద్ధతిలో లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఆన్‌లైన్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. 2బిహెచ్‌కే ఇళ్లు ఉన్న ప్రాంతానికి 5 నుంచి 7 కిలోమీటర్ల పరిధిలో ఉన్నవారినే ఎంపిక చేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలలో తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటర్‌వర్క్స్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని వచ్చే నెలాఖరులోగా మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉన్న అనర్హులను తొలగించాలని, ఆ ఇళ్లలో నివసించని వారికి ఫైనల్ నోటీస్ ఇచ్చి రద్దు చేయాలని, నోటీసులకు స్పందించని వారి ఇళ్లను రద్దు చేసి వారి స్థానంలో అర్హులైన వారిని ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు.



క్యూర్ పరిధిలో ఇంటి స్థలాలు ఉండి అర్హులైన దాదాపు తొమ్మిదివేల మందికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇన్‌ఛార్జి మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని ఇందిరమ్మ ఇళ్లకు లబ్దిదారుల ఎంపిక, మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులకు సూచించారు.

## కొత్త గేట్‌వేగా మామునూరు

**వరంగల్, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

వరంగల్ మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించిన పనులు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతులు, భూసేకరణ, సాంకేతిక పరిశీలన వంటి ప్రక్రియలను పూర్తి చేసిన ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టాలని నిర్ణయించింది. ఇప్పటికే రెండు ప్యాకేజీలకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసింది.

**కొత్త గేట్‌వేగా మామునూరు**

మామునూరులో నిర్మించనున్న విమానాశ్రయానికి తగిన పేరు సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వరంగల్ ప్రజల ప్రపంచ స్థాయి విమానాశ్రయ కల సాకారం కాబోతోందని ఆయన పేర్కొన్నారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన వివరాలను ఎక్స్ వేదికగా వెల్లడించారు. భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించడంతో పాటు అవసరమైన భూమిని సేకరించి ఏఏఐకి అప్పగించినట్లు సీఎం తెలిపారు. ఈ విమానాశ్రయం కేవలం ప్రయాణ సౌకర్యానికే పరిమితం కాకుండా పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వేగా మారుతుందని



పేర్కొన్నారు.

**పర్యావరణ అనుమతులపై దృష్టి**

మామునూరు విమానాశ్రయ పనుల పురోగతిపై రేవంత్ రెడ్డి ఇటీవల దిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమయ్యారు. మిగిలిన ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి ఏఏఐ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పర్యావరణ అనుమతుల అంశం కూడా చర్చకు వచ్చింది. సంబంధిత పత్రాలతో ఏఏఐ ఇప్పటికే దరఖాస్తు సమర్పించినందున అనుమతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

## గడిచిన 32 నెలల్లో 71,011 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి**

అందించేందుకు ఈ డీటీఆర్‌ల ఏర్పాటు ఎంతగానో దోహదపడింది. కొత్త కనెక్షన్లు, లోడ్ పెరుగుదల, పట్టణీకరణ, పారిశ్రామిక విస్తరణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంపిణీ వ్యవస్థ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచారు.

**వ్యవసాయ పంపుసెట్లకు మెరుగైన విద్యుత్**

కొత్త డీటీఆర్‌ల ఏర్పాటు వల్ల ఇప్పటికే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారం తగ్గింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్లు, లోవోల్టేజ్ సమస్యలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. వ్యవసాయ పంపుసెట్లకు మెరుగైన విద్యుత్ సరఫరా అందడంతో సాగునీటి అవసరాలు సకాలంలో తీరుతున్నాయి. మోటార్లు తరచూ కాలిపోవడం, మరమ్మతుల ఖర్చులు పెరగడం వంటి సమస్యలకు చెక్ పడింది.



**గృహ వినియోగదారులకు ప్రయోజనాలు**

కొత్త కాలనీలు, అపార్ట్‌మెంట్ సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలు మరియు పట్టణ విస్తరణకు అనుగుణంగా డీటీఆర్‌ల సంఖ్య పెరగడంతో విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపడింది. లో వోల్టేజ్, తరచూ ట్రిప్పింగ్, ఓవర్‌లోడింగ్ సమస్యలు తగ్గి స్థిరమైన వోల్టేజ్‌తో విద్యుత్ అందుతోంది. దీంతో గృహోపకరణాల పనితీరు మెరుగుపడటంతో పాటు అవి దెబ్బతినే ప్రమాదం కూడా తగ్గింది.

**వాణిజ్య సముదాయాలకు అనుగుణంగా..**

పట్టణాలు, ఐటీ కారిడార్లు, పరిశ్రమలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు మరియు వాణిజ్య సముదాయాల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. అధిక సామర్థ్యం గల డీటీఆర్‌ల ఏర్పాటు ద్వారా విద్యుత్ సరఫరా మరింత విశ్వసనీయంగా మారి, ఓవర్‌లోడ్ కారణంగా సంభవించే అంతరాయాలు తగ్గాయి.

**ఉద్యోగుల కృషికి నిదర్శనం**

ఈ విజయాల వెనుక టీజీఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు, అధికారులు, లైన్‌మెన్లు, ఆర్టిజన్లు మరియు సాంకేతిక సిబ్బంది అంకితభావంతో పనిచేయడం ప్రధాన కారణం. ఎండలు, వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు వారు నిరంతరం శ్రమిస్తున్నారు. భవిష్యత్తులో కూడా పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు మరియు సబ్‌స్టేషన్ల ఏర్పాటు, సామర్థ్య పెంపు పనులను మరింత వేగవంతం చేయనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ స్పష్టం చేసింది.

# అక్టోబర్ 9న ఆర్టీసీ ఎన్నికలు

- దశాబ్దం తర్వాత మోగిన ఎన్నికల నగారా
- కార్మికుల హక్కులను పునరుద్ధరించిన ప్రజాపాలన ప్రభుత్వం
- రవాణా శాఖ మంత్రి పొన్నం వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):

గత ప్రభుత్వ హయాంలో కాలరాసిన ఆర్టీసీ కార్మిక సంఘాల హక్కులను ప్రజాపాలన ప్రభుత్వం పునరుద్ధరిస్తోందని, దాదాపు దశాబ్దం తర్వాత ఆర్టీసీలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలను అక్టోబర్ 9న నిర్వహించనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆర్టీసీ కార్మిక సంఘాల చివరి గుర్తింపు ఎన్నికలు 2016 జూలై 19న జరిగాయని గుర్తు చేశారు. రాష్ట్ర సాధనకు పోరాడిన ఆర్టీసీ కార్మిక సంఘాల హక్కులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడిందని తెలిపారు. కార్మిక సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా గుర్తింపు కల్పించే ఎన్నికలు జరగకుండా అడ్డంకులు సృష్టించిందని ఆరోపించారు.




**ప్రజాపాలనలో ఆర్టీసీకి పునరుజ్జీవం**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీకి సంబంధించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు. కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడంతోపాటు వారి హక్కులను కూడా పునరుద్ధరిస్తున్నామన్నారు. తాజాగా కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రకటించారు. కార్మిక సోదరులందరూ స్వచ్ఛందంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిస్తున్నానన్నారు. గుర్తింపు సంఘాల ఎన్నికల అనంతరం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను ప్రారంభిస్తామని చెప్పారు. గుర్తింపు సంఘం ప్రతినిధులను అధికారుల కమిటీలో భాగస్వాములను చేసి ఇతర రాష్ట్రాల్లో విలీనం అనంతరం ఎదురైన ఇబ్బందులు ఇక్కడ పునరావృతం కాకుండా సమగ్రంగా, కార్మికుల ప్రయోజనాలను కాపాడే విధంగా విలీనం ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని వివరించారు.. యూనియన్ గుర్తింపు ఎన్నికలు, విలీనం అంశాలపై కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చించి ముందుకు సాగాలనే దిశగా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. కాగా, ప్రభుత్వ నిర్ణయం పట్ల ఆర్టీసీ కార్మిక లోకం హర్షం వ్యక్తం చేస్తోంది.

**కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు**

ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు డీఏలు చెల్లించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. 2017కు సంబంధించిన 21 శాతం, 2021కు సంబంధించిన 11 శాతం ఫిట్‌మెంట్ అందించామని, సీసీఎస్, పీఎఫ్ బకాయిల విడుదలతో పాటు నెలవారీ చెల్లింపుల ప్రక్రియ కొనసాగిస్తున్నామని, 1,432 కారుణ్య నియామకాలు పూర్తి చేశామని, గత ప్రభుత్వం సర్వీసు నుంచి తొలగించిన 250మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకున్నామని, నాలుగు వేల ఉద్యోగాల నియామకాలకు అనుమతి ఇచ్చామని, డ్రైవర్, శ్రామిక్ పోస్టుల నియామక ప్రక్రియను పూర్తి చేశామని ఆయన వివరించారు. 2,932 కొత్త బస్సుల కొనుగోలు చేపట్టామని, 600 బస్సులకు మహిళలను యజమానులుగా చేసే కార్యక్రమాన్ని చేపట్టామని, సంస్థ బలోపేతంతోపాటు కార్మికుల సంక్షేమానికి కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికులు కేవలం ఉద్యోగులు కాదు.. ప్రజా రవాణా వ్యవస్థకు వెన్నెముక.. వారి హక్కులను కాపాడటం, సంక్షేమాన్ని పరిరక్షించడం ప్రజాపాలన ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల భాగస్వామ్యంతో ఆర్టీసీని మరింత బలోపేతం చేస్తామని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్

- హైకోర్టు అనర్హత తీర్పుపై అప్పీల్
- ఉత్తర్వుల అమలుపై స్టే కోరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే
- పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో అనర్హత వేటు
- ఖైరతాబాద్ స్థానాన్ని ఖాళీగా ప్రకటించిన హైకోర్టు
- తీర్పుతో ఉప ఎన్నికకు తెరలేచిన పరిస్థితి

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. పార్టీ ఫిరాయింపుల కేసులో తనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఆయన అత్యున్నత న్యాయస్థానంలో అప్పీల్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఉత్తర్వుల అమలుపై తక్షణమే స్టే విధించాలని కోరారు.

**2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి విజయం**

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి గెలుపొందారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో ఆయనపై పార్టీ ఫిరాయింపుల చట్టం కింద అనర్హత వేటు వేయాలని ప్రత్యర్థి పార్టీల నేతలు పిటిషన్లు దాఖలు చేశారు.

**సెప్టెంబర్ 18న తీర్పు**

ఈ పిటిషన్లపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 18న తీర్పు వెలువరించింది. 2024 ఏప్రిల్ 23 నుంచి అమల్లోకి వచ్చేలా దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించింది. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానాన్ని ఖాళీగా ప్రకటించింది.

**ఇప్పుడు సుప్రీంకోర్టులో న్యాయపోరాటం**

హైకోర్టు తీర్పుతో ఖైరతాబాద్ స్థానం ఖాళీ కావడంతో ఉప ఎన్నికకు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తీర్పును రద్దు చేయడంతో పాటు దాని అమలుపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ అనంతరం వెలువరించే ఆదేశాలపై ఖైరతాబాద్ తదుపరి రాజకీయ పరిణామాలు ఆధారపడి ఉన్నాయి.

# ఇక ప్రజాక్షేత్రంలోనే పరీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు వేయడంతో బీఆర్ఎస్ న్యాయపోరాటంలో విజయం సాధించింది. అయితే ఈ విజయాన్ని రాజకీయంగా నిలబెట్టుకోవాలంటే ఇక ప్రజాక్షేత్రంలోనే పరీక్ష ఎదుర్కోవాల్సి ఉంటుంది. దానం నాగేందర్ అనర్హతతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం కావడంతో.. ఆ సీటును తిరిగి దక్కించుకోవడం బీఆర్ఎస్‌కు కీలకంగా మారింది.

**కోర్టు తీర్పుతో ఉప ఎన్నికకు మార్గం**

బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీనిపై బీఆర్ఎస్ చేసిన న్యాయపోరాటంలో హైకోర్టు.. ఫిరాయింపుల చట్టం కింద దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించింది. ఆయన శాసన సభ్యత్వం 2024 నుంచే రద్దయినట్లు తీర్పులో పేర్కొంది. తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించబోనని దానం నాగేందర్ స్పష్టం చేశారు. పార్టీ ఆదేశిస్తే ఖైరతాబాద్ ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. దీంతో ఇప్పుడు ఉప ఎన్నికపై రాజకీయ పార్టీల దృష్టి కేంద్రీకృతమైంది. న్యాయస్థానంలో సాధించిన విజయాన్ని ఓటర్ల తీర్పుగా మార్చుకోవాల్సిన బాధ్యత బీఆర్ఎస్‌పై పడింది.

**ఓడితే కేడర్‌లో నైరాశ్యం**

ఖైరతాబాద్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ ఓటమి పాలైతే ఆ ప్రభావం పార్టీ కేడర్‌పై పడే అవకాశం ఉంది. ఇప్పటికే వరుస రాజకీయ పరిణామాలను ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌కు మరో ఉప ఎన్నిక పరాజయం కార్యకర్తల్లో నిరుత్సాహానికి దారితీయవచ్చనే చర్చ జరుగుతోంది. కోర్టు ద్వారా అనర్హత వేటు సాధించినా.. అదే స్థానాన్ని తిరిగి గెలుచుకోలేకపోతే ఆ విజయాన్ని రాజకీయంగా నిలబెట్టుకోవడం కష్టమవుతుంది. మరోవైపు కాంగ్రెస్ ఖైరతాబాద్‌లో విజయం సాధిస్తే అధికార పార్టీకి అది రాజకీయంగా మరింత ఊతమిచ్చే అవకాశం ఉంటుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనర్హతతో ఏర్పడిన ఖాళీని తిరిగి కాంగ్రెస్ భర్తీ చేసుకుంటే.. ఆ ఫలితాన్ని తమకు అనుకూలమైన రాజకీయ సంకేతంగా ఆ పార్టీ ప్రచారం చేసుకునే అవకాశం ఉంటుంది.



**ప్రజల తీర్పే కీలకం**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించారు. అనంతరం ఆయన కాంగ్రెస్‌లో చేరడంతో నియోజకవర్గ రాజకీయ సమీకరణాలు మారాయి. ఇప్పుడు అదే ప్రజలు ఉప ఎన్నికలో ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ ఉప ఎన్నికలో గెలిస్తే హైకోర్టు తీర్పుతో పాటు ప్రజల తీర్పు కూడా తమకు అనుకూలంగా వచ్చిందని చెప్పుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఓడిపోతే మాత్రం న్యాయపరంగా సాధించిన విజయానికి రాజకీయ ఫలితం దక్కనట్లవుతుంది. అందుకే దానం నాగేందర్‌పై అనర్హత వేటు తర్వాత బీఆర్ఎస్‌కు అసలు పరీక్ష కోర్టులో కాదు.. ఇక ప్రజాక్షేత్రంలోనే.

# మరిన్ని ఆకర్షణీయమైన రంగుల్లో యూనిఫాం

- వచ్చే ఏడాదికి ఇప్పటినుంచే ప్రణాళిక
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):

విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని అధికారులను ఆదేశించారు. యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ పిల్లలకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జతను నెలాఖరులోగా అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి అధికారులు తెలియజేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పంపిణీ పూర్తయిందన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కార్పెట్లు, బెడ్‌షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని సీఎంకు అధికారులు వివరించారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున అందుకు తగిన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైందని సీఎం అన్నారు. సమీక్షలో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు సబ్యసాచి ఘోష్, బాల మాయాదేవి, అహ్మద్ నదీమ్, దివ్య దేవరాజన్, నవీన్ నికోలస్, శ్రుతి ఓఝా, సైదులు, సంతోష్, సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సాధనలో కీలక పాత్ర

- దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటా 10 శాతానికి పెంచే దిశగా ప్రణాళిక
- ప్రైవేట్, సంస్థాగత పెట్టుబడుల సమీకరణ వైపు అడుగులు
- క్యూర్, ప్యూర్, రేర్ విధానంతో సమతుల్య అభివృద్ధి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

న్యూఢిల్లీ, (సిరి న్యూస్), సెప్టెంబర్ 19 :

వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో తెలంగాణ కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దేశం నిర్దేశించుకున్న భారీ ఆర్థిక లక్ష్యాలను తక్షణ కార్యాచరణ బాధ్యతగా తెలంగాణ భావిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో శనివారం జరిగిన 'వికసిత్ భారత్ దిశగా భారతదేశ ప్రయాణానికి ఆర్థిక వనరుల సమీకరణ' సదస్సులో ఆయన ప్రసంగించారు. డిప్యూటీ సీఎంతోపాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. దేశం కనీవినీ ఎరుగని అభివృద్ధి సాధించేందుకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చు కుంటూనే ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడం, ఉత్పాదకతను పెంచడం, అభివృద్ధి ఫలాలను ప్రతి పౌరుడికి, ప్రతి ప్రాంతానికి అందించడం ప్రధాన సవాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వికసిత్ భారత్ నిర్మాణాన్ని కేంద్రం లేదా రాష్ట్రాలు విడివిడిగా సాధించలేవని, సహకార సమాఖ్య స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ కేవలం నిధులను కోరేందుకు కాక స్పష్టమైన అభివృద్ధి ప్రణాళిక, ఆర్థిక వనరుల సమీకరణకు నిర్దిష్ట విధానం, దీర్ఘకాలిక లక్ష్యంతో ఈ చర్చలో భాగస్వామ్యమవుతున్నదని తెలిపారు.

**మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం**

తెలంగాణ బలమైన ఆర్థిక పునాదులతో తదుపరి దశ వృద్ధికి సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. 202526లో రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని, ప్రస్తుత ధరల ప్రకారం 10.7 శాతం వృద్ధి నమోదైందని చెప్పారు. స్థిర ధరల ప్రకారం వాస్తవ జీఎస్‌డీపీ వృద్ధి 8.5 శాతంగా అంచనా వేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, ఇది జాతీయ సగటు రూ.2,19,575తో పోలిస్తే దాదాపు రెండింతలని వివరించారు. సేవల రంగం 13.5 శాతం, ద్వితీయ రంగం 9.4 శాతం వృద్ధి సాధించాయన్నారు. ప్రస్తుత వృద్ధి పథంలో కొనసాగితే 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ 1.21 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా ఉందని, అయితే అంతకంటే పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యం రాష్ట్రానికే పరిమితమైనది కాదని, 2047 నాటికి సుసంపన్నమైన, స్వావలంబనతో కూడిన వికసిత్ భారత్ నిర్మాణానికి తెలంగాణ అందించే భాగస్వామ్యమని భట్టి పేర్కొన్నారు. సదస్సులో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, ఆర్థిక నిపుణులు పాల్గొన్నారు.

**ప్రైవేట్ పెట్టుబడుల సమీకరణకు ప్రాధాన్యం**

మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నిర్మించాలంటే మౌలిక వసతులకు నిధులు సమకూర్చే విధానంలో మార్పు అవసరమని విక్రమార్క పేర్కొన్నారు. రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక వసతుల కోసం ప్రభుత్వ రుణాలపైనే అధికంగా ఆధారపడే పద్ధతి నుంచి క్రమంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేట్ పెట్టుబడులు, సంస్థాగత నిధులు, సావరిన్ ఫండ్స్ నుంచి అధిక మొత్తంలో పెట్టుబడులను సమీకరించి ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగించే నమూనా వైపు తెలంగాణ అడుగులు వేస్తోందన్నారు. ప్రాజెక్టుల్లో పెట్టుబడిదారుల రిస్క్‌ను తగ్గించడం, వయబిలిటీ గ్యాప్‌లను పూడ్చడం, ప్రైవేట్ పెట్టుబడులకు విశ్వాసం కల్పించడం వంటి అంశాల్లో ప్రభుత్వ నిధులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇందుకోసం పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యాలు గ్రీన్ బాండ్లు, బ్లెండెడ్ ఫైనాన్స్ వంటి మార్గాలను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.

**క్యూర్, ప్యూర్, రేర్‌తో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి**

అభివృద్ధి ఒకే నగరానికి పరిమితం కాకూడదని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాలు వెనుకబడకూడదన్న లక్ష్యంతో క్యూర్, ప్యూర్, రేర్ పేరుతో మూడు పరస్పర అనుసంధానిత ఆర్థిక ప్రాంతాలతో ప్రత్యేక అభివృద్ధి నమూనాను రూపొందించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ కేంద్రంగా క్యూర్(కోర్ అర్బన్ రీజియన్)ను అత్యున్నత సేవలు, కృత్రిమ మేధ, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్, ఫిన్‌టెక్, లైఫ్ సైన్సెస్, నాలెడ్జ్ ఆధారిత పరిశ్రమలకు కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధాన రవాణా మార్గాల వెంట ప్యూర్(పెరి అర్బన్ రీజియన్)ను పారిశ్రామిక, తయారీ రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు, రేర్(రూరల్ అగ్రికల్చరల్ అండ్ రిసోర్సు ఎకానమీ) ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు తీసుకురానున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో డిజిటల్ సాంకేతికత వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ల విస్తరణ, కోల్డ్ చైన్ వ్యవస్థల ఏర్పాటు ద్వారా గ్రామీణ ఉత్పత్తిదారులను అధిక ఆదాయం అందించే దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించనున్నట్లు చెప్పారు.

**30 వేలకుపైగా ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ**

భవిష్యత్ నగరాలకు నమూనాగా 30 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు భట్టి తెలిపారు. దేశంలో తొలి నెట్‌జీరో, ఏఐ ఆధారిత గ్రీన్ మెగాసిటీగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు, అంతర్జాతీయ పరిశోధనా కేంద్రాలు, క్లీన్ టెక్నాలజీ పార్కులు, పర్యావరణహిత నివాస ప్రాంతాలు ఇందులో భాగంగా ఉంటాయని వివరించారు. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలను అనుసంధానించే కీలక మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో రీజినల్ రింగ్ రోడ్డు ప్రధానమైనదన్నారు.

**యువతే తెలంగాణకు అతిపెద్ద బలం**

మ□డు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు మౌలిక వసతులు, పెట్టుబడులతోపాటు మానవ వనరులే అసలైన పునాది అని, యువతే రాష్ట్రానికి అతిపెద్ద బలమని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఉన్నత విద్యకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ప్రముఖ అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సామాజిక భద్రత, అందుబాటులో వైద్యం, నాణ్యమైన గృహ వసతి, మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాలకు మద్దతు ద్వారా అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలన్నదే తమ విధానమన్నారు.



# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష

- కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పరిస్థితులపై పర్యవేక్షించాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):

రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం సాయంత్రం బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీ (కమాండ్ కంట్రోల్ సెంటర్)కు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో నెలకొన్న పరిస్థితులను సమీక్షించారు. భారీ వర్షాలతోపాటు నగరంలో జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రకు చేపట్టిన ఏర్పాట్లను కూడా అక్కడి నుంచి పరిశీలించారు. గణేష్ శోభాయాత్ర ప్రారంభమయ్యే బాలాపూర్ తోపాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన శోభాయాత్ర మార్గాల్లో రహదారుల పరిస్థితి, రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, నీరు నిలిచే ప్రాంతాల్లో చేపట్టిన చర్యలు తదితర ఏర్పాట్లను సీఎస్ పరిశీలించారు. టీజీఐసీసీసీ ఇన్చార్జ్ అధికారి కమల్ హాసన్ రెడ్డి సీఎస్ కు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా జరుగుతున్న రియల్టైమ్ పర్యవేక్షణ, వివిధ ప్రాంతాల్లో పరిస్థితులపై అందుతున్న సమాచారం, శోభాయాత్ర మార్గాల్లో చేపట్టిన నిఘా ఏర్పాట్లను వివరించారు. శోభాయాత్ర మార్గాల్లో సీసీ టీవీ కెమెరాల ద్వారా చేపడుతున్న నిఘా, పర్యవేక్షణ ఏర్పాట్లను కూడా సీఎస్ పరిశీలించారు. కీలకమైన ప్రాంతాలు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలు, శోభాయాత్ర మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో సీసీ టీవీ నిఘాను మరింత పటిష్టం చేయాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, నీరు నిలిచే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చోట్ల వెంటనే నీటిని తొలగించే చర్యలు చేపట్టా లని సీఎస్ సూచించారు. దెబ్బతిన్న రోడ్లకు అవసరమైన మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాల కారణంగా శోభాయాత్రకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గణేష్ శోభాయాత్ర సందర్భంగా భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నిర్వహణ, విద్యుత్, వైద్య, అత్యవసర సేవలను సమన్వయంతో అందుబాటులో ఉంచాలని సీఎస్ సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎక్కడైనా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే సంబంధిత శాఖల అధికారులు స్పందించేలా సమన్వయం చేసుకోవాలని సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. భారీ వర్షాలు, గణేష్ నిమజ్జన శోభాయాత్ర నేపథ్యంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన అన్ని ముందస్తు చర్యలను తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు.

# విద్యుత్‌నగర్‌లో గణనాథుడికి రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు



- పలు గణేష్ మండపాల సందర్శన..
- భక్తులతో కలిసి అన్నప్రసాదంలో పాల్గొన్న మాజీ సర్పంచ్

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

భారతీనగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్‌నగర్ కాలనీలో రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి శనివారం వివిధ గణేష్ మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, ఉత్సవ నిర్వాహకులతో కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులకు రాజేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.
ఉత్సవాల నిర్వహణలో నిర్వాహకుల కృషిని అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేంద్ర చారి, పాటి సత్యనారాయణ, జావిద్, భూపాల్ రెడ్డి, రమేష్, సాయి సాయిబాబా, హరి, కాలనీ మాజీ అధ్యక్షుడు అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ రోడ్లకు కదలిక.. త్వరలో మోక్షం



- బీహెచ్ఈఎల్–అమీన్‌పూర్ మార్గంపై ఎంపీ సమీక్ష

**రామచంద్రపురం, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీహెచ్ఈఎల్ ఎక్స్ రోడ్డు నుంచి బందంకొమ్ము మీదుగా అమీన్‌పూర్ వరకు పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు, మార్గమధ్యంలోని కల్వర్టులను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు పర్యవేక్షించారు. సంబంధిత అధికారులతో కలిసి పనుల పురోగతిని పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వినాయక్‌నగర్, జ్యోతినగర్ కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సీఎంసీ, హెచ్ఎండీఏ, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించిన ఆయన, పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్లాసమ్ హైట్స్‌లో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్ పాల్గొన్నారు.



# శిల్పారామంలో పూంపుహార్ మెగా హస్తకళా ప్రదర్శన

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 19(సిరి న్యూస్):**
తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (పూంపుహార్) ఆధ్వర్యంలో శిల్పారామంలో మెగా హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పోను తమిళనాడు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి పి. మధన్ రాజా శనివారం ప్రారంభించారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల నైపుణ్యం కలిగిన కళాకారులు తయారు చేసిన సాంప్రదాయ హస్తకళా వారసత్వాన్ని హైదరాబాద్ ప్రజలకు పరిచయం చేయడమే ఈ ప్రదర్శన లక్ష్యమని ఆయన తెలిపారు. కార్యక్రమానికి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. అమృత జ్యోతి, పూంపుహార్ అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ హాజరయ్యారు.ఈ నెల 19 నుంచి 23 వరకు కొనసాగే ఈ ఎక్స్‌పోలో కాంస్య విగ్రహాలు, ఇత్తడి దీపాలు, తంజావూరు చిత్రాలు, ఆర్ట్ ప్లేట్లు, పేపియర్‌మాచే బొమ్మలు, చెక్కరాతి శిల్పాలు, మట్టి-టెర్రకోట వస్తువులు, కేన్ ఫర్నిచర్, అరటి నార, జ్యూట్, తాటి ఆకుల ఉత్పత్తులు, ఫ్యాషన్ ఆభరణాలు, ధూప సుగంధ ద్రవ్యాలు, చేతితో తయారైన వస్త్రాలు, చేనేత ఉత్పత్తులు అందుబాటు లో ఉంటాయని సి. గోపికన్నన్ తెలిపారు.



# ఘనంగా ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన వేడుకలు..





- పలు సేవా కార్యక్రమాలు.. కేక్ కటింగ్‌తో సంబరాలు
- పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురం, భారతీనగర్ ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. సేవా కార్యక్రమాలతో పాటు కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు సర్కిల్ సీఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈఎస్ఐ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గూడెం మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రోగుల ఆరోగ్యం గురించి ఆరా తీసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామచంద్రాపురంలోని బీహెచ్ఈఎల్ బస్ డిపో ఎక్స్ రోడ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఐలేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ, గూడెం మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్లకు చెందిన కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యే అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గూడెం మహిపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యతో పాటు ఆరోగ్యం విద్యార్థులకు అవసరం

- సోమక్కపేట్ పాఠశాలలో PTM & పోషకాహార దినోత్సవం
- విద్య తో పాటు ఆరోగ్యం, పోషకాహారం అవసరం

**చిలిపిచేడ్ సెప్టెంబర్ 19 (సిరి న్యూస్)**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోమక్కపేట్ లో శనివారం పేరెంట్స్ మీటింగ్ ,పోషకాహార దినోత్సవంను నిర్వహించారు విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు ఆరోగ్యం, పోషకాహారం, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్తు లక్ష్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు
ఈ సందర్భంగా MEO పి విటల్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని పిల్లల చదువుపై తల్లిదండ్రులు నిరంతరం శ్రద్ధ చూపాలని, వారి హాజరు, చదువు, క్రమశిక్షణ ప్రవర్తనను గమనించాలని అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మకత నైతిక విలువలు పెంపొందించుకోవాలని అన్నారు తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మధ్య నిరంతర సమన్వయం ఉంటే విద్యార్థుల్లో మంచి మార్పు తీసుకురావచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. MRO శివ చరణ్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం పోషకాహారం వారి విద్యాభ్యాసంపై కూడా ప్రభావం చూపుతాయని పిల్లలకు ప్రతిరోజూ సమతుల్యమైన పోషకాహారం అందించడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టగలరని, అందువల్ల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, గుడ్లు, పాలు ఇతర పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఆహారంలో భాగం చేయాలని సూచించారు అన్నారు. గ్రామస్థులు కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రోత్సహించాలని కోరారు. SI నర్సిములు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చిన్న వయస్సు నుంచే మంచి అలవాట్లు, బాధ్యతాయుతమైన ప్రవర్తన అలవర్చుకోవాలని విద్యార్థుల భద్రత విషయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ICDS-అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సంతోషిమాత , మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో ముఖ్యమని. చిన్న వయస్సు నుంచే పిల్లలకు సమతుల్యమైన ఆహారం, పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం మంచి అలవాట్లపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం,ఆరోగ్య అవగాహన , ఇతర సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లలకు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, గుడ్లు, పాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని పిల్లల ఆరోగ్యం, పోషకాహారం విద్య పరస్పరం అనుసంధానమై ఉన్నాయని, ఆరోగ్యంగా ఉన్న పిల్లలే చదువులో మంచి ప్రగతి సాధించగలరని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ దుర్గాచలం , మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో MRO, MEO, SI, సర్పంచ్, ICDS-అంగన్‌వాడీ సూపర్‌వైజర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కబడ్డీలో వివేకానంద గ్లోబల్ పాఠశాల విద్యార్థుల సత్తా

- బాచుపల్లి టోర్నమెంట్‌లో ప్రథమ స్థానం
- విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ మహిపాల్ రెడ్డి

**గుమ్మడిదల, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడా ప్రతిభను పెంపొందించేందుకు పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని వివేకానంద గ్లోబల్ పాఠశాల కరస్పాండెంట్ మహిపాల్ రెడ్డి అన్నారు. బాచుపల్లిలో మూడు రోజులపాటు నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్‌లో వివేకానంద గ్లోబల్ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి ప్రథమ స్థానం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విజేతలైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి తగిన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. చదువులో రాణించడంతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడం అభినందనీయమన్నారు. బాచుపల్లిలో జరిగిన కబడ్డీ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు సమన్వయంతో, ఆత్మవిశ్వాసంతో ఆటను కొనసాగించి ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం ప్రదర్శించడం పాఠశాలకు గర్వకారణమన్నారు. విజయం సాధించడమే కాకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు చక్కటి శిక్షణను అందిస్తున్న పిఈటి సుభాష్‌ను, జట్టు సభ్యుల మధ్య సమన్వయంతో ఆడటం అభినందించదగిన విషయమన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే క్రీడల్లో శిక్షణ, ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్‌లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత ఉన్నతమైన విజయాలు సాధించే అవకాశం ఉంటుందని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు పాఠశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్ పోటీల్లోనూ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు రామ్ సాయి, కార్తీక్, సాత్విక్, శశిధర్ రెడ్డి, సృజన సాయి, సాయి దేవాస్, విరాగ్ బాగ్, రోహిత్, అక్షయ్ రెడ్డి, అశ్విత్ రెడ్డి విద్యార్థులను డైరెక్టర్ నందిని శెట్టిపతి, ప్రిన్సిపల్ జ్యోతి, రాయన్న, పీఈటీ సుభాష్ అభినందించారు.





# బిహెచ్ఈఎల్ హెచ్‌పీఈపీలో సీఎండీ పర్యటన





- ఉత్పత్తి, ఆర్డర్ల అమలు.. నాణ్యత, సమయపాలనపై దృష్టి

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**


బిహెచ్ఈఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సదాశివమూర్తి శనివారం రామచంద్రాపురంలోని హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్ (హెచ్‌పీఈపీ)ను సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి, ఆర్డర్ల అమలు, కొత్త ఉత్పత్తుల అభివృద్ధి, భవిష్యత్ వ్యాపార ప్రాధాన్యతలపై అధికారులతో చర్చించారు. యూనిట్ ప్రాంగణంలో మొక్కలు నాటిన అనంతరం ఉత్పత్తి, తయారీ విభాగాలను పరిశీలించి, ఉత్పత్తి పురోగతి, కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై వివరాలు తెలుసుకున్నారు.
ఉత్పాదకత, నాణ్యత, సమయపాలన, వనరుల సమర్థ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యోగులకు సూచించారు. వివిధ కార్మిక, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు, సిబ్బందితో సమావేశమై వారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. ప్రస్తుత పోటీ పరిస్థితుల్లో సమష్టి కృషితో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఈఎల్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. శ్రీనివాస రావు, విశాఖపట్నం హెచ్‌పీఈపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. సుబ్రహ్మణ్యం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో జీఎంఆర్ జన్మదిన సందడి






- **గిగ్ వర్కర్లకు హెల్మెట్లు.. పూరిలో జగన్నాథుడి దర్శనం.. బీచ్‌లో సైకత శిల్పం**



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు, వేడుకలు నిర్వహించారు. జీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గిగ్ వర్కర్లకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. పటాన్‌చెరులోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. రక్తదాన, వైద్య శిబిరాలు, పేదలకు సహాయ కార్యక్రమాలు చేపట్టడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు ఒడిశాలోని పూరి శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకుని మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థించినట్లు తెలిపారు. పటాన్‌చెరు బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పూరి బీచ్‌లో రూపొందించిన ప్రత్యేక సైకత శిల్పాన్ని కూడా ఆయన వీక్షించారు. బీఆర్ఎస్

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుష్పగుచ్ఛంతో పాటు ప్రత్యేక లేఖను పంపించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాల్లో పటాన్‌చెరు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆసిఫ్, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, మేరాజ్ ఖాన్, జీఎంఆర్ యువసేన సభ్యులు, గిగ్ వర్కర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాలకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు..

- **దౌల్తాబాద్, బోరపట్ల చెరువులను పరిశీలించిన..**
- **జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్..**



**హత్నూర, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వినాయక శోభాయాత్రలు, నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు. శనివారం హత్నూర మండలంలోని దౌల్తాబాద్, బోరపట్ల గ్రామాల్లో వినాయక నిమజ్జనం జరగనున్న చెరువులను ఎస్పీ సందర్శించి, అక్కడ చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. నిమజ్జన ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన లైటింగ్, క్రేన్లు, గజ ఈతగాళ్లను ముందుగానే అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే గణేష్ శోభాయాత్రలు జరిగే మార్గాల్లో రోడ్ల పరిస్థితి, అవసరమైన మరమ్మతులు, చెరువుల వద్ద బారికేడింగ్, భద్రతా లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, అవసరమైన ఏర్పాట్లను నిమజ్జనాలకు ముందే పూర్తి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా జరిగేలా పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ పర్యటనలో హత్నూర తహసీల్దార్ షేక్ పర్వీన్, జిన్నారం ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు మాజీ ఎంపీపీ వావిలాల నర్సింలు, దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, కార్యదర్శి మజార్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు

- **నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన**
- **ప్రత్యేక లైట్లు, భారీ క్రేన్లతో పటిష్ఠ ఏర్పాట్లు**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని చెరువుల్లో గణేశ్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, కమిషనర్ దశరథ్, ఎస్ఐ అరుణ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు పరిశీలించారు.

నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో చెరువుల వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు విగ్రహాలను సురక్షితంగా నిమజ్జనం చేసేందుకు భారీ క్రేన్లను అందుబాటులో ఉంచుతున్నారు. భద్రతా చర్యలు, పారిశుధ్య ఏర్పాట్లు, ఇతర అవసరమైన వసతులను కూడా సిద్ధం చేస్తున్నారు. నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా చెరువుల వద్ద చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, నిమజ్జన సమయంలో అవసరమైన చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా విద్యుత్ వెలుగులు, భద్రత, పారిశుధ్యం, నిమజ్జనానికి అవసరమైన సదుపాయాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**చెరువుల్లోకి దిగొద్దు**

గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఉత్సవాల నిర్వాహకులు, యువకులు, భక్తులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నిమజ్జనం



సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువుల్లోకి దిగరాదని, ప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు, మున్సిపల్ సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ నిమజ్జన కార్యక్రమానికి పూర్తిగా సహకరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, భద్రతా నిబంధనలు పాటిస్తూ గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు విజయలక్ష్మి, చక్రపాణి, కుమార్ గౌడ్, నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్ నగర్ భవన నిర్మాణదారునిపై కేసు నమోదు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 19(సిరి న్యూస్):**

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపన్‌పల్లి ఎన్‌టీఆర్ నగర్ కాలనీ, సర్వే నం.124/D, ప్లాట్ నం.31/P వద్ద నిర్మించిన G+4 భవనం పగుళ్లు పెట్టి ఒక వైపుకు ప్రమాదకరంగా వంగినట్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలనలో గుర్తించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఉండటంతో నివాసితులను ఖాళీ చేయించి, చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేసి భవనం సమీపానికి వెళ్లవద్దని సూచించారు.సర్కిల్ 49, సెరిలింగంపల్లి, ఎస్ఎల్‌పీ జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఫిర్యాదు మేరకు భవనం నిర్మాణం,నిర్వహణ బాధ్యులు శ్రీమతి విశ్వనాధపల్లి లక్ష్మి ఇతరులపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం.1677/2026, బీఎన్ఎస్ సెక్షన్లు 125, 290 కింద కేసు నమోదైంది.ప్రజా భద్రతకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



# వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ఠ చర్యలు

- **కుల్చారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ * ఐపీఎస్***

**కొల్చారం సెప్టెంబర్ 19 (సిరి న్యూస్)**




శనివారం కుల్చారం పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న జీడీ, పార్ట్ 1, ఆల్ఫాబెటికల్ ఇండెక్స్ తదితర ముఖ్యమైన రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న సీజ్ చేసిన వాహనాలను కూడా పరిశీలించి, వాటికి సంబంధించిన కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అదనపు ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు. బ్యాంకులు, ఏటీఎంలు, ప్రధాన కూడళ్ల వద్ద సమర్థవంతంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఆస్తి సంబంధిత నేరాల నివారణకు ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును నిబంధనల ప్రకారం స్వీకరించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. కేసులకు సంబంధించిన ఆధారాలను నిబంధనల ప్రకారం ఈసాక్ష్యలో నమోదు చేసి భద్రపరచాలని, దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ, పోలీస్ స్టేషన్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్ నివేదికలను త్వరితగతిన పూర్తి చేయడంతోపాటు,

పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. కేసుల సత్వర పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో మెదక్ రూరల్ సీఐ ఎం. కృష్ణమూర్తి, ఎస్ఐ అహ్మద్ మొహినుద్దీన్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గణిత, గణాంక శాస్త్రంలో ఎం. నాగేష్‌కు పీహెచ్‌డీ

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**



హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎం. నాగేష్ పీహెచ్‌డీకి అర్హత సాధించారు. ఆర్థిక కాల శ్రేణుల అంచనాపై సమ్మిళిత యంత్ర, లోతైన అభ్యాస విధానాలతో ఆయన పరిశోధన చేశారు. ప్రపంచ ముడిచమురు ధరలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, నిఫ్టీ ఆటో, నిఫ్టీ ఐటీ సూచీల గణాంకాలను విశ్లేషించినట్లు పరిశోధన మార్గదర్శకుడు డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఆర్థిక మార్కెట్లలోని అస్థిరతను అంచనా వేయడంలో సమ్మిళిత విధానాలు మెరుగైన ఫలితాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన ఎదుగుదల



- **సర్పంచ్ దండెం ఆదర్శ్**

**వెల్దుర్తి, సెప్టెంబర్ 19, (సిరి న్యూస్):**

పోషణ మాసం సందర్భంగా వెల్దుర్తి మండలం పి ఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ ఓ డి సాంబయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ మేళా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఆదర్శ్ హాజరై విద్యార్థులు తయారు చేసిన వివిధ పోషకాహార వంటకాలతో ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వంటకాల తయారీ, పోషక విలువలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ చిన్ననాటి నుంచే సమతుల్య పోషకాహారాన్ని తీసుకోవడంతోపాటు జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో సులభంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, ఇతర పోషకాహార పదార్థాలను నిత్య ఆహారంలో భాగం చేసుకోవాలని తెలిపారు. మండలంలోని పలు పాఠశాలల్లోనూ పోషణ మేళా కార్యక్రమాలు నిర్వహించి నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు.

# ఏకాదంతా నమో నమః



- **వినాయక పూజల్లో పాల్గొన్న మెదక్ కలెక్టర్ దంపతులు ప్రతిమాసింగ్ ,శుభం సింగ్,ఏకాంషి , అద్విత,**

**మెదక్ సెప్టెంబర్,19(సిరి న్యూస్)**

మెదక్ పట్టణం లోని నేతాజీ గణేష్ మండలి కోలిగడ్డ నందు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ దంపతులు శనివారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ విగ్నేశ్వరుని కరుణాకటాక్షాలతో అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో తులతూగాలని సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించినట్లు కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో మెదక్ నేతాజీ గణేష్ మండలి సభ్యులు , సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# హఫీజ్‌పేట్‌లో మహిళపై హోంగార్డు దాష్టీకం!

- **సోషల్ వీడియో వైరల్.. హోంగార్డ్ ఆనంద్ అరెస్ట్ సర్వీస్ నుంచి తొలగింపు**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 19(సిరి న్యూస్):**



హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం రాత్రి తెలంగాణ పోలీస్ హోంగార్డు ఆనంద్ ఒక మహిళపై విచక్షణారహితంగా దాడి చేసి జుట్టు పట్టుకుని రోడ్డుపై ఈడ్చిన ఘటన వీడియో వైరల్ కావడంతో నగరంలో తీవ్ర ఆందోళన నెలకొంది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌కు డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న ఆయనను మియాపూర్ పోలీసులు గుర్తించి కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.సైబరాబాద్ సీపీ ఎం.రమేష్ ఆనంద్‌ను సర్వీస్ నుంచి తొలగించి కోర్టుకు హాజరుపరుస్తామని ప్రకటించగా, డీజీపీ సీవీ ఆనంద్ ఈ ప్రవర్తనను క్షమించరానిదని ఖండించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే అతడిని తెలంగాణ పోలీస్ శాఖకు తిరిగి పంపించింది. ఈ ఘటనపై మాజీ మంత్రి కేటీఆర్ పోలీసుల ప్రవర్తనను తీవ్రంగా విమర్శించారు.

# పశు వైద్య అధికారిని నియమించరా?

- మూడు నెలలు గా ఖాళీగా దర్శమిస్తున్న పశు వైద్యాధికారి కుర్చీ
- అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం



**వెల్దుర్తి, సెప్టెంబర్ 19,(సిరి న్యూస్ ):**

వెల్దుర్తి మండల కేంద్రంలోనీ మండల పశు వైద్యాధికారి కార్యాలయం లో పశు వైద్య అధికారి బదిలీపై వెళ్లి మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఇంకొక వైద్యాధికారిని జిల్లా అధికారులు నియమించకపోవడంతో మండల కేంద్రంలోని రైతులు అలాగే మండల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పశువు లకు వైద్య సలహాల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చిన పశు పోషకులకు నిరాశే ఎదురవుతుంది... అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పశువులు అనారోగ్యానికి గురై వైద్యం కోసం ఆశ్రయిస్తున్న పాడి రైతులు మండల పశు వైద్యాధికారి లేకపోవడం తో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు మండిపడుతున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే మండలానికి పశువైద్యాధికారిని నియమించాలని వారు కోరుతున్నారు.




# పెన్షన్ ల మంజూరు కు వెరిఫికేషన్

**రాయికోడ్, సెప్టెంబర్ 19(సిరి న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేయనున్న వితంతు, ఒంటరి మహిళ, వికలాంగుల పెన్షన్ ల మంజూరు కు వెరిఫికేషన్ అధికారి ఎంఈఓ నర్సింలు శనివారం వెరిఫికేషన్ నిర్వహించారు. రాయికోడ్ మండలం మామిడిపల్లి, ఇందూర్ గ్రామాల్లో శనివారం ఆయా గ్రామాల సర్పంచ్ లు మహబూబ్ పటేల్, మొగులయ్య లతో కలసి గ్రామాల్లోని దరఖాస్తు దారుల ఇంటింటికి వెళ్లి వారి ధ్రువ పత్రాలను పరిశీలించారు. ఆన్లైన్ లో వెరిఫికేషన్ నిర్వహించి ఫోటో క్యాప్చర్ చేశారు. అర్హులను గుర్తించి ప్రభుత్వం నూతన పెన్షన్ లను మంజూరు చేయనుందని ఎంఈఓ నర్సింలు తెలిపారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి లు బస్వారాజు, నరేష్ లు పాల్గొన్నారు.



# ఉల్లాసంగా ఉత్సాహం గా వినాయక నిమజ్జన సందడి



**రాయికోడ్, సెప్టెంబర్ 19(సిరి న్యూస్):**

రాయికోడ్ మండల పరిధిలోని యూసుఫ్ పూర్ గ్రామంలో సర్పంచ్ సంగారెడ్డి ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన వేడుకలు ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహం గా అత్యంత వైభవంగా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించారు. గ్రామంలోని భక్తులందరినీ సమన్వయం చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్పంచ్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామ వీధుల గుండా వినాయకుడి ఊరేగింపు భజనలు, కోలాటాలు ,డప్పు చప్పుళ్లతో ఎంతో కోలాహలంగా సాగింది. నిమజ్జనం జరిగే చెరువు వద్ద సర్పంచ్ స్వయంగా ఉండి
తగినంత రక్షణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు గ్రామ ప్రజలకు సర్పంచ్ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు,యువతీ యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై బోలో గణేష్ మహారాజ్ కీ జై అంటూ నినాదాలు చేస్తూ పండగ ను సంతోషంగా జరుపుకున్నారు.

# విద్య తో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి






- మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా.
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్.

**రామాయంపేట, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్)**

నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులని, విద్యార్థి దశ నుంచే విద్యతో పాటు స్నేహభావం,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్త, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ సూచించారు.రామాయంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాలలో చేరిన నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలుకుతూ ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగరాజు గుప్త మాట్లాడుతూ, ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఫీజులు చెల్లించలేక అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్న పరిస్థితుల్లో రామాయంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కావడం ఎంతో ప్రయోజనకరంగా మారిందన్నారు. నాలుగేళ్ల క్రితం ప్రారంభమైన కళాశాల తక్కువ వసతులతోనే ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్న అధ్యాపకుల సేవలను ఆయన అభినందించారు. భవిష్యత్తులో కళాశాలకు 5 ఎకరాల విస్తీర్ణంలో నూతన భవనం నిర్మించేందుకు ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో కృషి చేస్తామని తెలిపారు.విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకునే సాధనమని అధ్యాపకులు పేర్కొన్నారు. స్నేహభావంతో మెలుగుతూ, క్రమశిక్షణతో ముందుకు సాగి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థి దశలో వేసే ప్రతి అడుగు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వంటి విద్యాసంస్థలు పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యకు వారధిగా నిలుస్తూ వారి కలలకు రెక్కలు తొడుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు దేవుని రంజిత్ ,పుట్టి సందీప్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల స్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకీ స్వామి, బైరం కుమార్ కళాశాల అధ్యాపకులు,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయానికి స్థల పరిశీలన.!

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.





**మెదక్ సెప్టెంబర్,19(సిరి న్యూస్)**

జిల్లాలో తాత్కాలికంగా కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించేందుకు అనువైన పాఠశాల భవనాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ చాంబర్లో కేంద్రీయ విద్యాలయ డిప్యూటీ కమిషనర్ , సంతోష్ కుమార్ , అసిస్టెంట్ కమిషనర్ ఎ.ఎ. ఇజ్రాయల్, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్యతో కలిసి సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్యా వసతులను పెంచేందుకు క్రమంగా కొత్త విద్యాలయాలను మంజూరు చేస్తోందని ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసిందని , మెదక్ జిల్లాలో నూతన కేంద్రీయ విద్యాలయ నెలకొల్పేందుకు హవేలీ ఘనపూర్ మండలంలో వై పి ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ పరిసర ప్రాంతాలలో 06 ఎకరాల స్థలాన్ని గుర్తించడం జరిగిందన్నారు.
అందులో భాగంగా మెదక్ జిల్లాలో కేంద్రీయ విద్యాలయాన్ని తాత్కాలికంగా ప్రారంభించేందుకు అనువైన విద్యాలయ భవన సముదాయాలను గుర్తించాలని, గుర్తించిన వెంటనే కేంద్రీయ విద్యాలయం తాత్కాలికంగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని నూతన కేంద్రీయ విద్యాలయం నిర్మాణం పూర్తయిన వెంటనే తాత్కాలికంగా
ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాన్ని నూతన భవనాల్లోకి తరలించే విధంగా భవిష్యత్తులో చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు మెదక్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయ నెలకొల్పడానికి భవనాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, గణాంక అధికారి నవీన్, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నింటికీ ఆధారే ఆధారం.!

- మీ పిల్లలకు ఆధార్ నమోదు పూర్తి చేశారా?
- మా పిల్లలకు ఆధార్ నమోదు చేసుకున్నాను.
- 0 నుంచి 5 సంవత్సరాల వయసు గల పిల్లల ఆధార్ నమోదు వేగవంతం చేయాలి.
- పిల్లలందరికి (బాల ఆధార్) తప్పనిసరి.
- ఏకాంషి , అద్వితల ఆధార్ నమోదుకు కలెక్టర్ ప్రతిమాసింగ్, శుభం సింగ్ దంపతులు.



**మెదక్ సెప్టెంబర్,19(సిరి న్యూస్)**

అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 05 సంవత్సరాలలోపు పిల్లలకు బాల ఆధార్ నమోదు తప్పనిసరి అని కలెక్టర్ ప్రతిమసింగ్ తెలిపారు.శనివారం మెదక్ పట్టణంలో రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద సామాన్యరాలుగా కుటుంబ సభ్యులతో కలిసి తన పిల్లల ఏకాంషి , అద్వితల ఆధార్ నమోదు చేసుకుని ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 0 నుండి ఐదు సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదు తప్పనిసరిగా ఉండాలన్నారు. పిల్లల కోసం బాల ఆధార్‌ను యూఐడీఏఐ తీసుకొచ్చిందని సూచించారు. 5 సంవత్సరాల్లోపు పిల్లలకు దీనిని జారీ చేస్తారని వివరించారు.బాల ఆధార్ అనేది నీలి రంగులో ఉంటుందన్నారు. పిల్లలకు ప్రత్యేకంగా జారీ చేసే ఆధార్ కార్డు పిల్లలను గుర్తించడంలో ఉపయోగపడుతుందని స్కూల్స్, పాస్ పోర్ట్ దరఖాస్తులు, ప్రభుత్వ స్కీమ్స్, ఇతర సేవలను పొందటంలో సహాయపడుతుందన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ కార్డును తీసుకోవడం వల్ల వారికి ప్రత్యేక గుర్తింపును అందిస్తుందన్నారు.పిల్లలు పుట్టగానే దీని కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఐదేళ్ల తర్వాత ఆధార్ అప్‌డేషన్ చేసుకోవాలని, 15 నుంచి 17 సంవత్సరాల మధ్య కూడా మరొకసారి అప్‌డేషన్ చేసుకోవాలని సూచించారు.అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుంచి పెద్దవారి వరకు దేశంలో నివసించే ప్రతీఒక్కరికీ ఆధార్ అనేది తప్పనిసరి అని అన్నారు .

# అద్భుతమైన వైద్యంతో పసి ప్రాణానికి పునర్జన్మ

- నెలలు నిండకముందే 980 గ్రాముల బరువుతో జన్మించిన శిశువు
- ఊపిరితిత్తులు అభివృద్ధి చెందక అత్యంత విషమ పరిస్థితి
- 50 రోజుల పాటు వెంటిలేటర్‌పై ఉంచి విజయవంతంగా చికిత్స
- డయాలసిస్ సైతం నిర్వహించి, మెరుగైన వైద్యం అందించిన డాక్టర్లు
- ప్రస్తుతం 1.6 కిలోల బరువుకు చేరి పూర్తిగా కోలుకున్న చిన్నారి
- శిశురక్ష ఆసుపత్రి వైద్యులను అభినందించిన జగ్గారెడ్డి





**సంగారెడ్డి, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):**

సంగారెడ్డి పట్టణంలోని శిశురక్ష చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్లు అరుదైన వైద్యం అందించి ఓ పసిబిడ్డ ప్రాణాలను కాపాడి ఆదర్శంగా నిలిచారు. నెలలు నిండకముందే, కేవలం 980 గ్రాముల అతి తక్కువ బరువుతో జన్మించిన శిశువు ఆరోగ్యం అత్యంత విషమంగా మారింది. ఊపిరితిత్తులు సరిగా అభివృద్ధి చెందకపోవడంతో పాటు కిడ్నీలు పనిచేయక డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆందోళనకు గురైన శిశువు తల్లిదండ్రులు తమ బాబును టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వద్దకు తీసుకువచ్చి తమ ఆవేదనను వెళ్లగక్కారు. వెంటనే స్పందించిన జగ్గారెడ్డి ఆ పసిబిడ్డను సంగారెడ్డిలోని శిశురక్ష చిల్డ్రన్స్ ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందేలా చూశారు. ఆసుపత్రి వైద్యులు దాదాపు 50 రోజుల పాటు ఆ పసికందును కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారు. వెంటిలేటర్‌పై ఉంచి అత్యంత క్లిష్టమైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన సందర్భాల్లో డయాలసిస్ నిర్వహించారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణ, అద్భుతమైన చికిత్స ఫలితంగా శిశువు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. పుట్టినప్పుడు కేవలం 980 గ్రాములు ఉన్న ఆ పసిబిడ్డ.. 50 రోజుల చికిత్స అనంతరం ప్రస్తుతం 1.6 కిలోల బరువుకు చేరుకుని ఆరోగ్యంగా మారింది.

**స్వయంగా ఆసుపత్రికి వెళ్లి అభినందించిన జగ్గారెడ్డి**

సంగారెడ్డిలోనే ఇటువంటి అత్యాధునిక వైద్య సేవలు అందించి, పసిబిడ్డకు వైద్యులు పునర్జన్మ ప్రసాదించారనే విషయం తెలుసుకున్న జగ్గారెడ్డి స్వయంగా ఆసుపత్రికి వెళ్లారు. చిన్నారిని పరిశీలించి, ప్రాణాలు కాపాడిన డాక్టర్లను, ఆసుపత్రి యాజమాన్యాన్ని ఘనంగా అభినందించారు. హైదరాబాద్ లాంటి పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ప్రాణాపాయ స్థితి నుంచి బిడ్డను కాపాడిన తీరును ఆయన ఎంతగానో ప్రశంసించారు.

**ఉదారత చాటుకున్న ఆసుపత్రి యాజమాన్యం**

సుమారు 50 రోజుల పాటు జరిగిన ఈ వైద్యానికి మొత్తం రూ.4 లక్షలకు పైగా ఖర్చు కాగా, శిశువు తల్లిదండ్రులు తమ వంతుగా రూ. 2 లక్షల వరకు చెల్లించారు. మిగతా మొత్తాన్ని తాను చెల్లిస్తానని జగ్గారెడ్డి ముందుకురాగా..
పేద కుటుంబం పరిస్థితిని గమనించిన ఆసుపత్రి యాజమాన్యం మానవతా దృక్పథంతో బిల్లులో సగం మొత్తాన్ని పూర్తిగా మినహాయించింది. వైద్యుల ప్రాణాలను నిలపే నైపుణ్యం, యాజమాన్యం చూపిన ఉదారత ఆ తల్లిదండ్రుల కళ్లలో ఆనందాన్ని నింపింది.

# విశ్వకర్మల ఐక్యతే లక్ష్యంగా విశ్వకర్మ ఏక్తా పాదయాత్ర






**తూప్రాన్ సెప్టెంబర్ 19 సిరి న్యూస్**


తూప్రాన్ మున్సిపల్ పట్టణానికి చెందిన విశ్వకర్మనులు దేశవ్యాప్తంగా విశ్వకర్మల సాంస్కృతిక పూర్వవైభవం సామాజిక సాధికారత కోసం 1,700 కిలోమీటర్ల ఆధ్యాత్మిక యాత్రకు శనివారం తూప్రాన్ పట్టణంలోని పోతురాజు పల్లి కమాన్ వద్ద ఘన స్వాగతం పలికారు దేశవ్యాప్తంగా విశ్వకర్మల ఐక్యతను చాటుతూ వారి సాంస్కృతిక పూర్వవైభవాన్ని పునరుద్ధరించి సామాజిక సాధికారత ఆర్థిక స్వావలంబనతో పాటు రాజకీయ పునరేకీకరణ లక్ష్యంగా బ్రహ్మశ్రీ విశ్వనాథుల పుష్పగిరి చేపట్టిన విశ్వకర్మ ఏక్తా పాదయాత్ర హైదరాబాద్ నుంచి ఢిల్లీ వరకు జాతీయ రహదారి ఎన్‌హెచ్ 44 మీదుగా 1,700 కిలోమీటర్ల మేర 74 రోజుల పాటు సాగనున్న ఈ పాదయాత్ర సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లోని బోరబండ శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయం నుంచి ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభమైంది నవంబర్ 29 వరకు కొనసాగనున్న ఈ యాత్రను విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు యన్మనగండ్ల రమేష్‌చారి తెలిపారు విశ్వకర్మ ఏక్తా యాత్ర తూప్రాన్ మండలం పోతరాజుపల్లి కమాన్ వద్దకు చేరుకోగానే పట్టణ విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మలు భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు మూడు కిలోమీటర్ల దూరం యాత్ర సాగి తూప్రాన్ అయ్యప్ప దేవాలయం వద్ద యాత్రకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విశ్వకర్మల ఐక్యత ఆధ్యాత్మిక చైతన్యం, పూర్వీకుల కళా వారసత్వ పరిరక్షణ సమాజ అభ్యున్నతి వంటి ఆశయాలతో సాగుతున్న పాదయాత్రకు స్థానికులు సంఘీభావం తెలిపారు

**ఐక్యతతోనే సమాజ అభ్యున్నతి**

విశ్వకర్మల ఆధ్యాత్మిక సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించడంతో పాటు సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడం సామాజికంగా ఆర్థికంగా సాధించే దిశగా చైతన్యం కల్పించడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యాలుగా నిర్వాహకులు తెలిపారు విశ్వకర్మల ఐక్యతా నినాదంతో సాగుతున్న ఈ పాదయాత్రకు తూప్రాన్‌లో లభించిన స్వాగతం సమాజ ఐక్యత పట్ల స్థానికుల అభిమానం ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రతిబింబించింది ఈ కార్యక్రమంలో తూప్రాన్ పట్టణానికి చెందిన విశ్వబ్రాహ్మణులు శ్రీనివాస్‌చారి బ్రహ్మచారి సతీష్‌చారి రాంచంద్రంచారి రాజుచారి మహేష్‌చారి వెంకట్‌చారి ఆంజనేయులు శ్రీనుచారి యాదగిరిచారి నవీన్‌చారి వెంకటేష్‌చారి సంతోష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని మహిళా ఆత్మహత్య

**తూప్రాన్ సెప్టెంబర్ 19 సిరి న్యూస్**



తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని బోయవాడ ప్రాంతంలో బండారి నర్సమ్మ అనే మహిళ వయస్సు సుమారు 44 సంవత్సరాలు శనివారం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం అందిన వెంటనే తూప్రాన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి ఆత్మహత్యకు సంబంధించిన కారణాలపై విచారణ చేపట్టి నర్సమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తాము తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు



# ఎక్సైజ్ దాడుల్లో అల్ప్రాజోలం పట్టివేత

**మెదక్ సెప్టెంబర్,19(సిరి న్యూస్)**

అక్రమంగా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో మెదక్ ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పాపన్నపేట మండలం సీతానగర్ గ్రామానికి చెందిన మాదాసు రవి వద్ద (107) గ్రాముల అల్ప్రాజోలం కల్లులో కలిపే నిషేధిత మత్తు పదార్థం స్వాధీనం చేసుకున్నమన్నారు. దాని విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని తెలిపారు. అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకుని,అతని వద్ద ఉన్న అక్రమ అల్ప్రాజోలం ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై సంబంధిత ఎక్సైజ్ చట్టాల కింద కేసు నమోదు చేసి, న్యాయస్థానం కు హాజరు పరిచమన్నారు. అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ డిటీఎఫ్ సిఐ గోపాల్ నాయక్ తెలిపారు. ఈ దాడులను ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎల్ నర్సింహా రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించమన్నారు.ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది జీవన్, పుండరికం, వహీద్, స్రవంతి ఉన్నారు.

# అభివృద్ధి–పర్యావరణం.. రెండూ కలిసే సాగాలి

- విజ్ఞాన్ భవన్‌లో ఎన్జీటీ గ్లోబల్ గ్రీన్ మీట్‌లో ప్రధాని మోదీ ప్రసంగం
- భవిష్యత్ తరాలకు వనరులు అందేలా అభివృద్ధి విధానాలు ఉండాలి
- విద్యుత్ వాహనాల వినియోగంతో కాలుష్యాన్ని తగ్గించే అవకాశం
- రైల్వేల విద్యుదీకరణతో కోట్ల లీటర్ల డీజిల్ ఆదా
- కాప్–21 లక్ష్యాలను గడువుకు ముందే భారత్ చేరుకుంది

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:**



దేశ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండూ సమాంతరంగా కొనసాగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ఎన్జీటీ గ్లోబల్ గ్రీన్ మీట్ సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రకృతి వనరులను కాపాడుతూనే ఆర్థిక, సామాజిక ప్రగతిని ముందుకు తీసుకెళ్లడమే స్థిరమైన అభివృద్ధికి మార్గమని పేర్కొన్నారు.

**స్వచ్ఛమైన రవాణాపై దృష్టి**

భారత్‌లో విద్యుత్ వాహనాల వినియోగం మరింత పెరగాల్సిన అవసరం ఉందని మోదీ అన్నారు. రవాణా రంగంలో స్వచ్ఛమైన ఇంధనాన్ని ప్రోత్సహించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. రైల్వేల విద్యుదీకరణతో ఇప్పటికే కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని పేర్కొన్నారు. విద్యుత్ ఆధారిత రవాణా విస్తరణ ఇంధన పొదుపుతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు.

**వాతావరణ లక్ష్యాల్లో ముందడుగు**

అంతర్జాతీయ వాతావరణ లక్ష్యాల సాధనలో భారత్ ముందుగానే చర్యలు చేపట్టిందని ప్రధాని తెలిపారు. కాప్-21లో నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువుకు ముందే భారత్ సాధించిందని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రకృతి వనరుల సంరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్ తరాలకు అవసరమైన వనరులు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు

# గణనాథ విఘ్నాలు తొలగించి విజయాలను అందించు

**కొల్చారం సెప్టెంబర్ 19(సిరి న్యూస్)**



విఘ్నాలు తొలగించి, విజయాలను అందించే దైవంగా, వినాయకుణ్ణి హిందూ సమాజం కొలుచు కుంటుందని పాల్వంచ యాదమ్మ రామకృష్ణ గౌడ్ దంపతులు, కుమారుడు అరుణ్ కుమార్ గౌడ్ లు తెలిపారు . వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు శనివారం నాడు మండల కేంద్రం కొల్చారంలో శ్రీ హనుమాన్ వినాయక ఉత్సవ కమిటి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి పాల్వంచ అరుణ్ కుమార్ గౌడ్,గ్రామ పురోహితులు కొలాచల హర్ష వర్ధన్ శర్మ వేద మంత్రముల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ పూజలు, ధార్మిక క్రతువులు విఘ్నేశ్వరుని పూజతో ప్రారంభించడం ద్వారా హిందూ సంప్రదాయాల్లో గణనాయకునికి తొలి ప్రాధాన్యత నిస్తామని తెలిపారు. వాడ వాడలా మండపాలు ఏర్పాటు చేసుకుని తొమ్మిది రోజుల పాటు గణేశ్ నవరాత్రులు జరుపు కుంటూ, పిల్లలు పెద్దలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం తిరిగి గాడిన పడి, పాడి పంటలతో తెలంగాణ రైతు కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని కోరుతూ, ఏకదంతుణ్ణి వారు ప్రార్థించారు. ఈ పూజ కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, అశోక్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, పాంద్ర వెంకటేష్, తిమ్మన్న గారి ఆంజనేయులు, పట్లోరి నర్సిములు, మనోహర్,అఖిల్, రితిన్, సత్యనారాయణ,తెనుగు శేఖర్,రామాగౌడ్, శేఖర్, సార రామకృష్ణ, శ్రీధర్,నర్సిములు,వడ్ల శివ, సుదర్శన్, దుర్గ ప్రసాద్ గౌడ్,అనిల్, శ్రీధర్, చిన్న రాములు, చెన్నయ్య, ఆనంద్, పాంద్ర శ్రీనివాస్, శ్రీశైలం,నాగరాజు, శేఖర్ సత్యనారాయణ, లక్ష్మి నారాయణ , రాజు, వంశీ, సంపత్, శివ, లంబాడి శ్రీనివాస్,ప్రవీణ్, రాము,కుమ్మరి నాగరాజు,సంజీవ్ రావు తదితరులు పాల్గొని గణనాథుడిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .

# డూసూ ఫలితాలపై సీజేపీ నేత సంచలన వ్యాఖ్యలు

- ప్రతిపక్షాల ఓట్ల చీలికతోనే ఏబీవీపీ విజయం
- మెజారిటీ విద్యార్థులు ప్రస్తుత పాలనకు వ్యతిరేకమే
- గెలిచిన వారు 'రాజులు, రాణులు కాదు: సౌరవ్ దాస్ వ్యాఖ్య
- కాంగ్రెస్ సీజేపీపై దృష్టి పెట్టడం కంటే రాజకీయ వ్యూహాన్ని మార్చుకోవాలని సూచన
- దీపాంశు షోకీన్ గెలుపును ప్రతిపక్షాలకు ఉదాహరణగా ప్రస్తావన

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:**



ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ (DUSU) ఎన్నికల ఫలితాలపై కాక్రోచ్ జనతా పార్టీ (CJP) సభ్యుడు సౌరవ్ దాస్ స్పందించారు. ప్రతిపక్షాల మధ్య ఓట్లు చీలిపోవడం వల్లే ఏబీవీపీ మూడు కేంద్ర పోస్టులను గెలుచుకోగలిగిందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుత పాలనకు వ్యతిరేకంగా మెజారిటీ విద్యార్థులు ఉన్నప్పటికీ.. ప్రతిపక్ష ఓట్ల విభజన ఫలితాలపై ప్రభావం చూపిందని పేర్కొన్నారు.

**గెలిచినవారు 'రాజులు కాదు'**

ఎన్నికల్లో విజయం సాధించిన వారు 'రాజులు లేదా రాణులు కాదు' అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సౌరవ్ దాస్ అన్నారు. గెలిచిన అభ్యర్థులకు మెజారిటీ విద్యార్థులు ఓటు వేయలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, దాని అనుబంధ సంస్థలు సీజేపీపై దృష్టి పెట్టడం కంటే తమ రాజకీయ వ్యూహాన్ని పునఃపరిశీలించుకోవాలని సూచించారు. ఈ మార్పు ప్రక్రియ 12 ఏళ్లుగా కొనసాగుతున్నప్పటికీ..ప్రజలు ఇక సహనం కోల్పోతున్నారని అన్నారు.

**దీపాంశు గెలుపును ఉదాహరణగా..**

ఎన్ఎస్‌యూఐ టికెట్ లభించకపోవడంతో స్వతంత్రంగా పోటీ చేసి వైస్ ప్రెసిడెంట్‌గా దీపాంశు షోకీన్ భారీ మెజారిటీతో గెలవడాన్ని సౌరవ్ దాస్ ప్రస్తావించారు. లెఫ్ట్ పార్టీల్లోని కొన్ని వర్గాలు 'సైద్ధాంతిక స్వచ్ఛత, ప్రత్యేకత'కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు ఇదే విధంగా విడివిడిగా కొనసాగితే.. అధికార పక్షాన్ని ఎదుర్కోవడంలో ఇబ్బందులు తప్పవని, ప్రతిపక్షంలోనే కొనసాగాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు.

**ఏబీవీపీకి మూడు పోస్టులు**

డూసూ ఎన్నికల్లో నాలుగు కేంద్ర పదవుల్లో మూడు ఏబీవీపీ ఖాతాలోకి వెళ్లాయి. యశ్ దబాస్ అధ్యక్షుడిగా, రియా ఛాఫ్డీ కార్యదర్శిగా, లక్ష్య రాజ్ సింగ్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా స్వతంత్ర అభ్యర్థి దీపాంశు షోకీన్ విజయం సాధించారు. ఏబీవీపీ విజయంతో బీజేపీ వర్గాల్లో ఉత్సాహం కనిపించగా.. కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు విజేతలకు అభినందనలు తెలిపారు.

# అమిత్ షాకు అస్వస్థత..

**హుబ్బళ్లి, సెప్టెంబర్ 19:**

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. కర్ణాటకలోని హుబ్బళ్లిలో కేఎల్ఈ జగద్గురు గంగాధర మహాస్వామిగళు మూరుసావిరమఠ్ వైద్య కళాశాల నూతన అకాడమిక్ భవనం, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఆయన హాజరు కావాల్సి ఉంది. అయితే ఆరోగ్యం సహకరించకపోవడంతో కార్యక్రమానికి దూరంగా ఉన్నారు.

**ప్రభాకర్ కోరే ప్రకటన**

ఈ విషయాన్ని కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు ప్రభాకర్ కోరే సభలో వెల్లడించారు. చారిత్రాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాల్సిన అమిత్ షా తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, వైద్యుల సూచనతో హోటల్ గదిలో విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిపారు.

**సంయుక్తంగా ప్రారంభోత్సవం**

అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్య విభాగాధిపతి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, బెళగావి ఎంపీ జగదీష్ శెట్టర్, శ్రీ జగద్గురు మూరుసావిరమఠానికి చెందిన శ్రీ గురుసిద్ధ రాజయోగింద్ర స్వామి కలిసి వైద్య సంస్థలను ప్రారంభించారు.

# 2047 లక్ష్యం.. యువతే కీలకం

- 20వ రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి పైగా నియామక పత్రాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:**

2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంలో యువత పాత్ర అత్యంత కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్ వివిధ దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు) యువతకు కొత్త ఉద్యోగ, కెరీర్ అవకాశాలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన 20వ రోజ్‌గార్ మేళాలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యువతను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా 51 వేల మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు.

**ఎఫ్‌టీఏలతో విస్తరిస్తున్న అవకాశాలు**

భారత్ ఇప్పటివరకు వివిధ దేశాలతో 40 ఎఫ్‌టీఏలు చేసుకుందని మోదీ తెలిపారు. వీటి ద్వారా దేశీయ వ్యాపారులకు కొత్త మార్కెట్లు, భాగస్వామ్యాలు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. అదే సమయంలో భారత యువతకు నైపుణ్యాలు, ప్రతిభ ఆధారంగా కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో భారత యువత సామర్థ్యంపై నమ్మకం పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వ సేవల్లోకి అడుగుపెడుతున్న యువత ప్రతి నిర్ణయంలోనూ దేశ అభివృద్ధి, స్వావలంబన లక్ష్యాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.

**బ్రిక్స్‌లో యువత భాగస్వామ్యం**

ఇటీవల జరిగిన బ్రిక్స్ సదస్సును ప్రస్తావించిన ప్రధాని.. ప్రభుత్వాల మధ్య సహకారానికే బ్రిక్స్ పరిమితం కాకూడదన్నారు. భారత పారిశ్రామికవేత్తలు, రైతులు, మహిళలు, యువత కూడా అంతర్జాతీయ భాగస్వామ్యంలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలని చెప్పారు.



**'నాగరిక్ దేవో భవ'తో సేవ**

ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరుతున్న వారు 'నాగరిక్ దేవో భవ' స్ఫూర్తితో పనిచేయాలని మోదీ సూచించారు. కొత్త సాంకేతికత, వ్యవస్థలను అర్థం చేసుకుంటూ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని అన్నారు. 'మిషన్ కర్మయోగి' ఈ దిశగా ఉద్యోగులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పౌరులకు ప్రభుత్వంతో ఎదురయ్యే అనుభవమే ప్రభుత్వంపై వారి నమ్మకాన్ని నిర్ణయిస్తుందని, ఒక పౌరుడి జీవితం సులభతరం అయ్యేలా పనిచేయడమే నిజమైన విజయమని చెప్పారు.

**12.75 లక్షల మందికి నియామకాలు**

20వ రోజ్‌గార్ మేళాను దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించారు. రెవెన్యూ, రైల్వేలు, హోం వ్యవహారాలు, ఆరోగ్యం-కుటుంబ సంక్షేమం, ఆర్థిక సేవలు, రక్షణ తదితర కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా ఎంపికైన వారు విధుల్లో చేరనున్నారు. ఈ మేళాతో కలిపి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో సుమారు 12.75 లక్షల మంది యువతకు నియామక పత్రాలు అందించినట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది.

# మెదడును పాడుచేసే అలవాట్లు ఇవే..!

మన అలవాట్లే మనల్ని కంట్రోల్ చేస్తాయి. మన ఆలోచనా తీరును, మన సామర్థ్యాన్ని కూడా. అదెలా అంటే వీటన్నింటికీ మూలాధారమైన మెదడుపై ప్రభావం చూపి. అవును మనకు ఉన్న ప్రతి అలవాటు కూడా మెదడుపై కొంత ప్రభావాన్ని చూపుతుంది. అది మంచి అలవాటైనా.. చెడ్డ అలవాటైనా. మనం పూర్తిగా ఆరోగ్యంగా ఉండాలంటే ముందు మన మెదడు ఆరోగ్యంగా ఉండాలి. అలా లేని పక్షంలో బయలకు మనం ఎంత దిట్టంగా కనిపించిన లోపల సమస్యలు కుంగదీస్తుంటాయి. మన శరీరంలో అన్ని అవయవాలు మెదడుపై ఆధారపడే పనిచేస్తాయి. మెదడు ఇచ్చిన సూచనల మేరకే అవయవాలు తమ పనిని చేస్తాయి. కానీ మనకు ఉండే కొన్ని అలవాట్లు మెదడును పాడు చేస్తాయని, తద్వారా మన పూర్తి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని అంటున్నారు నిపుణులు. మరి అలాంటి అలవాట్లు ఏంటో ఒకసారి చూద్దామా..

### రోజంతా కూర్చొని ఉండటం:

గంటల కొద్దీ టీవీలకు, మొబైల్ స్క్రీన్లకు ఎదురుగా కూర్చొని టైం వేస్ట్ చేయడం ఆపండి. ఇలా చేయడం వల్ల మీ మెమొరీశక్తి తగ్గిపోయే విధంగా మెదడులో మార్పులు చేస్తుంది. గంటకొకసారి స్వల్ప విరామం తీసుకుంటూ కాస్త దూరం నడిచేలా ప్లాన్ చేసుకోండి.



### ఎక్సర్‌సైజ్ చేయకపోవడం:

శారీరక శ్రమ తగ్గిపోవడం మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపిస్తుందట. చాలా అధ్యయనాల్లో రుజువైన విషయమేమిటంటే, ఎక్సర్‌సైజ్ డైలీ చేసే వారిలో జ్ఞాపక శక్తి తగ్గిపోవడం తక్కువగా కనిపించిందట. అంతేకాకుండా, మెదడులోని జ్ఞాపక శక్తికి కారణమయ్యే హిప్పోక్యాంపస్ అనే భాగానికి సపోర్ట్ అందిస్తుంది. వయస్సు ఎక్కువైందనో, ఇతర కారణాలతో ఖాళీగా కూర్చోకుండా సింపుల్ యాక్టివిటీస్ చేస్తుండండి. వాకింగ్ లాంటి సింపుల్ వ్యాయామాలు చేస్తుండటం వల్ల కలిగే ఫలితాలు చూసి మీరే ఆశ్చర్యపోతారు.

### ఒత్తిడి తీసుకోవడం:

ప్రతి విషయానికి ఆలోచిస్తూ ఉంటే, న్యూరోటిజం వస్తుందని గుర్తించండి. ఇది మెదడు సైజును చిన్నగా చేయడంతో పాటు జ్ఞాపక శక్తిని తగ్గిస్తుంది. ఒత్తిడి నుంచి బయటపడేలా రిలాక్సేషన్ టెక్నిక్స్ పాటించండి. యోగా, ధ్యానం లాంటివి చేస్తుండండి.





### రక్తపోటును నిర్లక్ష్య చేయడం:

హైబీపీ అయినా లోబీపీ అయినా కచ్చితంగా మెదడుపై ప్రభావం చూపిస్తుంది. మెదడుకు రక్త సరఫరా అయ్యే వేగాన్ని తగ్గించేస్తుంది. ఫలితంగా మెదడులోని కణాల తీరు మారిపోతుంది. దీని కోసం రక్తపోటును అదుపులో అంటే 120/80 గా మెయింటైన్ చేయండి.

### ఫాస్ట్ ఫుడ్ తినడం, షుగరీ డ్రింక్స్ తాగడం:

మీరు తీసుకునే ఆహారంలో షుగర్ లేదా ఫ్యాట్ ఎక్కువ కాకుండా చూసుకోండి. ఈ అలవాట్లు గుండెకు మాత్రమే కాదు మెదడుకు కూడా అనారోగ్యాన్ని తెచ్చిపెడతాయి. వాటికి బదులుగా చేపలను, కూరగాయలను, ధాన్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల బ్రెయిన్ హెల్త్ మెరుగవుతుంది.



### ఒంటరితనం:

ప్రశాంతత పేరుతో చాలా మంది ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. నిజానికి ఒంటరితనం జ్ఞాపక శక్తిని తగ్గించి మతిమరుపుకు కారణమవుతుంది. మీ ఆలోచనలకు తగ్గ వ్యక్తులతో కలిసి టైం స్పెండ్ చేయండి. ఒంటరిగా గడిపేవారికి వినడం ఇష్టం ఉండదు. అలా కాకుండా ఎదుటివారు చెప్పే మాటలు ఎక్కువగా వింటూ ఉండండి.

### నిద్ర గురించి పట్టించుకోకపోవడం:

నిద్రకు సరిగా సమయం కేటాయించకపోవడం వల్ల మీ ఫోకస్ తగ్గిపోతుంది. ఫలితంగా మానసిక సామర్థ్యం తగ్గిపోతుంది. కనీసం ప్రతి రోజు రాత్రి ఏడు గంటల సేపు నిద్రపోవడం ముఖ్యమని తెలుసుకోండి.



### ఆడుకోవడానికి సమయం ఇవ్వకపోవడం:

ఆటలు మెదడుకు పని పెంచేలా చేస్తాయి. జ్ఞాపక శక్తిని మెరుగుపరుస్తాయి. సరదాగా ఉంచుతూనే మెదడు పనితీరును కాపాడతాయి. ఆటల కోసం సమయం ఇవ్వకపోవడం వల్ల మెదడు ఆరోగ్యం పెంపొందించుకునే అవకాశాన్ని కోల్పోతారు. దీని కోసం మీకున్న రకరకాల హాబీలను ఎంజాయ్ చేయండి. పుస్తకాలు చదవడం, పజిల్స్ పూర్తి చేయడం వంటివి కూడా మెదడును ఎంగేజ్ చేయడానికి ఉపయోగపడతాయి.





# పిల్లల ముందు పేరెంట్స్ చేయకూడని మూడు పనులు

పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పడే తాపత్రయం అంతా ఇంతా కాదు. వారికి ఉజ్వల భవితను అనుక్షణం ఆలోచిస్తుంటారు. కానీ వాళ్లు పిల్లల ముందు చేసే కొన్ని పనులే పిల్లల జీవితాలను ప్రమాదంలో పడేస్తాయని నిపుణులు అంటున్నారు. ఈ మాట ఎవరో అంటుంది కాదు.. చాణుక్యుడు చెప్పిన మాట ఇది. చాణుక్యుడు చిన్నపెద్దా తేడా లేకుండా అందరికోసం ఎన్నో విలువైన న్యాయసూత్రాలు చెప్పాడు. అందులో భాగంగా జీవితాన్ని ఎలా గడపాలి చెప్పడంతో పాటు.. క్లిష్టపరిస్థితుల్లో కూడా ఎలా ప్రవర్తించాలి అన్నది వివరించారు. ఆయన పిల్లలను ఎలా పెంచాలి అన్న అంశాన్ని కూడా చెప్పారు. పిల్లల ముందు తల్లిదండ్రులు చేసే ఎలాంటి పనులు.. వారి భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి, ప్రమాదంలో పడేస్తాయి అన్న అంశాలను కూడా ఆయన చెప్పారు. తల్లిదండ్రుల నోటి నుంచి వచ్చే ప్రతిమాట పిల్లలపై ప్రభావం చూపుతుందని అందుకే పిల్లలు దగ్గర్లో ఉన్న సమయంలో ఆచితూచి మాట్లాడాలని చాణుక్యుడు అంటున్నాడు. పిల్లలు చిన్నప్పుడు వారి పరిసరాల్లో తల్లిదండ్రులు ఎలా ప్రవర్తిస్తారో.. పిల్లలు పెద్దయిన తర్వాత కూడా అదేలా ప్రవర్తిస్తారని ఛాణుక్యుడు అంటున్నారు. అందుకే పిల్లలు చుట్టుపక్కల ఉన్నప్పుడు తల్లిదండ్రులు చేయకూడని కొన్ని విషయాలను చాణుక్యుడు చెప్పాడు. అవేంటో తెలుసా..

పిల్లల ముందు కించపరిచే పదాలు, దూషనలు చేయకూడదు. చెడు పదాలను తప్పిదాలి కూడా మాట్లాడకూడదు. వారి ముందు చెడు పదాలు, నోరుజారి మాట్లాడటం చేస్తే వారు భవిష్యత్తులో అదే నేర్చుకుంటారు. అవి మరింత సమస్యలకు దారితీస్తుంది. పిల్లలను నాగరికులుగా తమ బాధ్యతను గుర్తించి తదనుగుణంగా నడుచుకోవాలి. పిల్లల ముందు చాలా మర్యాదగా ఉంటే.. వారు కూడా అదే నేర్చుకుంటారని, పెరిగే కొద్దీ వారు కూడా మర్యాదగా ప్రవర్తించడం నేర్చుకుంటారు.

పిల్లల ముందు ఒట్లు వేయడం, ప్రమాణాలు చేయడం చేయకూడదు. ఏ తల్లిదండ్రీ కూడా తమ పిల్లల ముందు ఈ తప్ప ఎట్టిపరిస్థితుల్లో చేయకూడదు. ఇది పిల్లల మనస్సులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లల ముందు మాట్లాడేటప్పుడు గౌరవంతో మాట్లాడాలి. ఇతరుల గురించి కూడా మంచే మాట్లాడాలి.



పిల్లల ముందు అబద్ధాలు కూడా ఆడకూడదు. వారి ముందే అబద్ధాలు చెప్తే.. అబద్ధాలు చెప్పడం తప్ప కాదన్న భావన వారిలో పెరుగుతుంది. మీ అబద్ధాలలో పిల్లలను కూడా కలిపితే వారిలో మీపై గౌరవం, నమ్మకాన్ని కోల్పోతారని చాణుక్యుడు చెప్తున్నాడు. వీళ్లు మీకు కూడా అబద్ధాలు చెప్పడం ప్రారంభించే అవకాశం ఉందని, అందుకే పిల్లల ముందు అబద్ధాలు చెప్పకపోవడమే మంచిదని చాణుక్యుడు అంటున్నాడు.

తల్లితండ్రులు తమ పిల్లల ముందు గొడవ పడడం, ఇతరుల తప్పుల గురించి గట్టిగా మాట్లాడడం వంటివి చేస్తుంటారు. ఇది చాలా పెద్ద తప్పు అని చాణక్యుడు చెప్పాడు. ఇలా చేయడం వల్ల పిల్లలకు తల్లిదండ్రుల పట్ల గౌరవం పోతుంది. అందువల్ల, పిల్లలు మిమ్మల్ని అవమానించడానికి, చెడుగా చిత్రీకరించడానికి వెనుకాడరు. అందుకే ఇలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని చాణక్యుడు చెబుతున్నాడు.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

ఆదివారం
సెప్టెంబర్-20-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 254

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 5

## ఆక్రమించుకున్న రహదారిని కూల్చివేసిన ఇంటి యజమాని

**సిరి పత్రిక కథనానికి స్పందన**

- సకాలంలో స్పందించిన మున్సిపల్ అధికారులు
- ప్రత్యేక కథనం ప్రచురించిన సిరి దినపత్రిక కు ప్రశంసల జల్లు

4




# ప్రకృతిని విస్మరిస్తే విలయ తాండవమే!

## పర్యావరణాన్ని రక్షించకపోతే భారీ మూల్యం తప్పదు



- ఖాళీ ప్రదేశాలు, పంట పొలాల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు
- మద్యం సీసాలు పగలగొడుతుండటంతో అన్నదాతల తీవ్ర ఆవేదన
- వేల ఏళ్లు గడిచినా భూమిలో కరగని ప్లాస్టిక్ మహమ్మారి
- చెరువులు, వాగుల కబ్జాలతో ముంచెత్తుతున్న ఆకస్మిక వరదలు
- అడవుల నరికివేత, కొండల విధ్వంసంతో పర్యావరణ ముప్పు
- పాఠశాలల స్థాయి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంచాలి

5

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ విధ్వంసం ప్రమాదకర స్థాయికి చేరింది. ఎక్కడ ఖాళీ ప్రదేశం కనిపించినా ప్లాస్టిక్ వ్యర్థాలు, కవర్లతో నిండిపోతోంది. ముఖ్యంగా సెలవు దినాల్లో బహిరంగ ప్రదేశాలు, పంట పొలాల గట్లపై మద్యం సేవించే కొందరు బాధ్యతారహితంగా ప్లాస్టిక్ గ్లాసులు, తినుబండారాల కవర్లను విచ్చలవిడిగా పారేస్తున్నారు. అంతటితో ఆగకుండా మద్యం సీసాలను పొలాల్లోనే పగలగొట్టడంతో వ్యవసాయ పనులకు వెళ్లే అన్నదాతల కాళ్లు తెగి తీవ్ర రక్తస్రావమవుతోందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. వేల సంవత్సరాలైనా నేలలో కరిగిపోని ఈ ప్లాస్టిక్ మహమ్మారి వల్ల భూగర్భ జలాలు ఇంకక, పంటలు పండక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో చెత్తకుండీలను ఏర్పాటు చేసి వ్యర్థాలను సేకరించేలా అధికార యంత్రాంగం రాష్ట్రవ్యాప్త కార్యాచరణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- సిరి న్యూస్, పాపన్నపేట్



భూతాపం పెరిగి అకాల వర్షాలు, ఎండల తీవ్రతతో విలయం



# వినాయక నిమజ్జనాలు ఒకేరోజు జరిగేనా?


- మున్సిపల్, పోలీస్ శాఖల మధ్య సయోధ్యతో
- చెరువుల వద్ద అప్రమత్తత అవసరం
- అధికారుల ఆదేశాలను యువత పాటించేనా?


**నిమజ్జనంలో డీజే సౌండ్ నియంత్రించబడేనా?**

(గుమ్మడిదల, సిరి న్యూస్) వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేయాల్సిన అవసరం ఉంది. కానీ గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలో తొమ్మిది రోజుల అనంతరం ఎవరికీ నచ్చిన రోజున వారు వినాయక నిమజ్జనం నిర్వహించిన సందర్భాలు గతంలో చాలాసార్లు ఉన్నాయి. నిమజ్జనాలను ఎవరికి నచ్చిన తీరులో వారు నిర్వహించడం జరుగుతోంది. గ్రామంలో రోజుకో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయడం వల్ల నిర్వాహకులు ఏర్పాటు చేసే డీజే సౌండ్‌తో పాటు బ్యాండ్ వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని రోడ్డుకు ఇరువైపులా నివసించే ప్రజలు వాపోతున్నారు. వృద్ధులు సైతం ఆ శబ్దాలను తట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



3








# ఎన్‌హెచ్-65 పనుల్లో జాప్యం


**ప్రయాణికులకు అవస్థలు**

- గడువు పొడిగించినా 32 శాతమే పనులు..
- నాణ్యతపై తనిఖీలు చేయాలంటున్న మెట్టు శ్రీధర్

2

రామచంద్రపురం, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్): సంగారెడ్డి ఎక్స్ రోడ్స్ నుంచి మదీనగూడ వరకు ఎన్‌హెచ్65పై చేపట్టిన ఆరు వరుసల రహదారి విస్తరణ పనుల్లో జాప్యంపై నవభారత్ నిర్మాణ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ ఆందోళన వ్యక్తం చేశారు.








# ఎన్‌హెచ్-65 పనుల్లో జాప్యం

## ప్రయాణికులకు అవస్థలు

- గడువు పొడిగించినా 32 శాతమే పనులు..
- నాణ్యతపై తనిఖీలు చేయాలంటున్న మెట్టు శ్రీధర్

రామచంద్రపురం, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్): సంగారెడ్డి ఎక్స్ రోడ్స్ నుంచి మదీనగూడ వరకు ఎన్‌హెచ్-65పై చేపట్టిన ఆరు వరుసల రహదారి విస్తరణ పనుల్లో జాప్యంపై నవభారత్ నిర్మాణ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ ఆందోళన వ్యక్తం చేశారు. కిలో మీటర్ 493/000 నుంచి 524/000 వరకు 29.35 కిలో మీటర్ల మేర చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ.1,297.75 కోట్ల వ్యయం మంజూరైంది. పనుల పూర్తికి తొలుత 2026 జూలై 3 గడువుగా నిర్ణయించగా, కేంద్ర ప్రభుత్వ పార్లమెంటరీ సమాచారంలో 2027 మార్చి 31 వరకు గడువు పొడిగించినట్లు, ప్రస్తుతం 32 శాతం మేర పనులు పూర్తయినట్లు పేర్కొన్నారని శ్రీధర్ తెలిపారు.



పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు, స్థానికులు, విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. రద్దీ సమయాల్లో ప్రయాణ సమయం పెరుగుతోందని, నిర్మాణ పనుల కారణంగా అంబులెన్సులు వంటి అత్యవసర సేవలకు కూడా ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. సర్వీస్ రోడ్ల నిర్మాణం, ఇతర పనుల నాణ్యతపై స్థానికుల్లో కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్నాయని శ్రీధర్ అన్నారు. నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము నియంత్రణకు క్రమం తప్పకుండా నీటిని

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 6 Lanning of Pune-Hyderabad section of NH-65 from km 493+00 to 524+000 from Sangareddy X Road to Madinaguda (Excluding BHEL Flyover from Km 520+000 to Km 521+650) in the State of | 1297.75 | 29.35 | 31.03.2027 | 34 | 32 | Land Acquisition | Sangareddy, Rangareddy |

చల్లాలని కోరారు. రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్నది అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎన్‌హెచ్ఏఐ అధికారులు రహదారి, సర్వీస్ రోడ్లు, బాక్స్ డ్రైన్లు, వినియోగిస్తున్న నిర్మాణ సామగ్రిపై అవసరమైన నాణ్యతా పరీక్షలు నిర్వహించాలని శ్రీధర్ కోరారు. పరీక్షల్లో ఏవైనా లోపాలు గుర్తిస్తే నిబంధనల ప్రకారం సంబంధిత సంస్థలతో సరిదిద్దించాలని, అసంపూర్తి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన రహదారి అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.





# వినాయక నిమజ్జనాలు ఒకేరోజు జరిగేనా?

- మున్సిపల్, పోలీస్ శాఖల మధ్య సయోధ్యతో
- చెరువుల వద్ద అప్రమత్తత అవసరం
- అధికారుల ఆదేశాలను యువత పాటించేనా?

## నిమజ్జనంలో డీజే సౌండ్ నియంత్రించబడేనా?



**(గుమ్మడిదల, సిరి న్యూస్)** వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేయాల్సిన అవసరం ఉంది. కానీ గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలో తొమ్మిది రోజుల అనంతరం ఎవరికీ నచ్చిన రోజున వారు వినాయక నిమజ్జనం నిర్వహించిన సందర్భాలు గతంలో చాలాసార్లు ఉన్నాయి. నిమజ్జనాలను ఎవరికి నచ్చిన తీరులో వారు నిర్వహించడం జరుగుతోంది. గ్రామంలో రోజుకో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయడం వల్ల నిర్వాహకులు ఏర్పాటు చేసే డీజే సౌండ్‌తో పాటు బ్యాండ్ వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని రోడ్డుకు ఇరువైపులా నివసించే ప్రజలు వాపోతున్నారు. వృద్ధులు సైతం ఆ శబ్దాలను తట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం గ్రామాల్లోని అన్ని వినాయక విగ్రహాలకు ఒకేరోజు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇలా చేయడం వల్ల గ్రామ ప్రజలందరూ వినాయక విగ్రహాలను ఒకేసారి దర్శించుకునే అవకాశం ఉండటంతో పాటు, రోజుకో విగ్రహం నిమజ్జనం పేరుతో ఎదురయ్యే శబ్ద కాలుష్య సమస్య కూడా తొలగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో మున్సిపల్ శాఖ అధికారులు చొరవ తీసుకొని గ్రామంలోని అన్ని వినాయక విగ్రహాలకు ఒకేరోజు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### నిమజ్జనం రోజు డీజే సౌండ్లు నియంత్రించేనా?

వినాయక నిమజ్జనాలను శాంతియుతంగా నిర్వహించాలని పోలీస్ శాఖ అధికారులు ఆదేశిస్తున్నప్పటికీ, గతంలో చెదురుమదురు ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. నిమజ్జనం సమయంలో డీజేలు ఏర్పాటు చేయరాదని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ, గతంలో ప్రతి వినాయక నిమజ్జనం వద్ద డీజేలను ఏర్పాటు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ డీజేల వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ శబ్దాల కారణంగా పురాతన ఇళ్లు సైతం అదిరిపోతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయంలో పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. డీజేలకు అనుమతి లేదని శాంతి కమిటీ సమావేశాల్లో పోలీసులు స్పష్టం చేస్తున్నప్పటికీ, ఆ ఆదేశాలు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. నిబంధనలను అమలు చేయడంలో పోలీసులు సైతం ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని పలువురు గ్రామస్తులు అంటున్నారు. ఈ సంవత్సరం నిమజ్జన సమయంలో పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకొని డీజే శబ్దాలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

### అధికారుల ఆదేశాలను యువత పాటించేనా?

వినాయక విగ్రహాల ఏర్పాటు విషయంలో అధికారులు సూచిస్తున్న నిబంధనలు, ఆదేశాలను యువత పాటిస్తుందా? అన్న కోణంలోనూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. ప్రతి ఏటా భారీ స్థాయిలో వినాయక విగ్రహాలను కొనుగోలు చేయడం, మండపాలను ఏర్పాటు చేయడం, విద్యుత్ వినియోగించడం, నిమజ్జనం సమయంలో భారీ డీజేలను ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రతిసారి వాపోతున్నా, దీనిపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకునే వారు లేకపోతున్నారని పలువురు అంటున్నారు. యువతను నియంత్రించడం ఎవరి వల్లా సాధ్యం కావడం లేదని, నిమజ్జన సమయంలో ఎవరైనా సూచనలు చేసినా వినిపించుకునే పరిస్థితిలో కొందరు ఉండటం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మరోవైపు పోలీసులు సైతం ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోకపోవడం వల్ల సమస్యలు పునరావృతమవుతున్నాయని వారు అంటున్నారు.

### చెరువుల వద్ద నిమజ్జనంలో జాగ్రత్త సుమా!



వినాయక విగ్రహాలను ఆయా గ్రామాల్లోని స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేయడం సర్వసాధారణం. ప్రస్తుతం చెరువుల్లో నీరు ఆశించిన స్థాయిలో లేకపోయినప్పటికీ, చెరువుల్లో మట్టి పూడికలు తీయడం వల్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఆ గుంతల్లో నీరు నిలిచి ఉండటంతో అవి కనిపించక నిమజ్జనం సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిమజ్జన సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ అధికారులు ముందస్తుగా అప్రమత్తమై చెరువుల వద్ద నిమజ్జన సమయంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ విగ్రహాలను సురక్షితంగా నిమజ్జనం చేసేందుకు క్రేన్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- **24న నామినేషన్లు.. 25న పరిశీలన.. 26న ఉపసంహరణ.**
- **అక్టోబర్ 4న ఎన్నికలు. అదే రోజు ఫలితాలు.**
- **వివరాలు వెల్లడించిన మెదక్ ఆర్డీఓ, ఎన్నికల అధికారి రమాదేవి.**

**రామాయంపేట, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్)** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలను అక్టోబర్ 4న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్‌ను శనివారం నాడు విడుదల చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ సభ్యులు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివరాలను గమనించి, నిర్ణీత తేదీల్లో నామినేషన్లు దాఖలు చేయాలని ఆమె సూచించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 24న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మెదక్ ఆర్డీవో కార్యాలయంలో మేనేజింగ్ కమిటీ సభ్యుల పదవులకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు రమాదేవి తెలిపారు. సెప్టెంబర్ 25న ఉదయం 10గంటల నుంచి నామినేషన్ల పరిశీలన నిర్వహించి, చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితాను ప్రకటిస్తామన్నారు. సెప్టెంబర్ 26న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని, అనంతరం తుది నామినేషన్ల జాబితాతో పాటు అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామని పేర్కొన్నారు. అవసరమైతే అక్టోబర్ 4న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని రమాదేవి తెలిపారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటిస్తామని చెప్పారు. ఫలితాల ప్రకటన అనంతరం కార్యవర్గ సభ్యుల ఎన్నిక ప్రక్రియ చేపడతామని వెల్లడించారు. మేనేజింగ్ కమిటీ సభ్యుల పదవులకు నామినేషన్ రుసుము రూ.10 వేలుగా నిర్ణయించినట్లు, ఈ రుసుము తిరిగి చెల్లించబడదని రమాదేవి తెలిపారు. నామినేషన్ ఫారాలను సెప్టెంబర్



24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికల అధికారి వద్ద వ్యక్తిగతంగా లేదా ఆయనకు రాతపూర్వకంగా అధీకృతం చేసిన వ్యక్తి ద్వారా పొందవచ్చన్నారు. పోలింగ్ రోజున ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డుతో పాటు , మరొక ఫొటో గుర్తింపు ధ్రువీకరణ పత్రాన్ని సభ్యులు తప్పనిసరిగా తీసుకురావాలని ఎన్నికల అధికారి రమాదేవి సూచించారు.



THE INDIAN RED CROSS SOCIETY
MEDAK DISTRICT BRANCH, TELANGANA
ELECTION NOTICE

All the Members of the Indian Red Cross Society, Medak District Branch are hereby informed that Elections to the Managing Committee of The Indian Red Cross Society, Medak District Branch are ordered by the District Collector, Medak District to be held on 04-10-2026 and the detailed Election Programme is shown below :

DETAILED PROGRAMME

| DATE | TIME | PROGRAMME | PLACE |
|---|---|---|---|
| 24-09-2026 | 10-00 AM to 1-00 PM | Filling of Nominations for the post of Managing Committee Members | Office of the Revenue Divisional Officer, Medak. |
| 25-09-2026 | 10-00 AM Onwards | Scrutiny of nominatons and publications of valid list of Nominations | Office of the Revenue Divisional Officer, Medak. |
| 26-09-2026 | 10-00 AM to 1-00 PM | Withdrawal of Nominations and Publication of final list of Nominations and allotment of symbols | Office of the Revenue Divisional Officer, Medak. |
| 04-10-2026 (Conduct of Elections if necessary) | From 8-00 AM to 3-00 PM | Polling | Office of the Revenue Divisional Officer, Medak. |
| | From 4-00 PM Onwards | Counting of Votes | |
| | After completion of counting of votes | Declaration of Results | |
| | After declaration of results | Conduct of Elections to the Office Bearers | |

The Nomination fees of Rs. 10,000/- (Ten Thousand only) non-refundable and the nomination forms may be obtained from the Election Officer in Person or authorized by him on written requisition on 24-09-2026 from 10-00 AM to 1-00 PM.
For Further details Contact the Election Officer, Phone No.9346999257.

Date: 19-09-2026
Place: Medak District

K. Rama Devi,
Revenue Divisional Officer/Election Officer
Medak

**Note: The Members are requested to bring Photo Identity Card issued by the Society along with proof of Photo Identity for the purpose of identification at the Polling Station.**





# ఆక్రమించుకున్న రహదారిని కూల్చివేసిన ఇంటి యజమాని

## సిరి పత్రిక కథనానికి స్పందన

సిరి ఎఫెక్ట్..సిరి ఎఫెక్ట్ సిరి ఎఫెక్ట్ సిరి ఎఫెక్ట్..సిరి ఎఫెక్ట్

- సకాలంలో స్పందించిన మున్సిపల్ అధికారులు
- ప్రత్యేక కథనం ప్రచురించిన సిరి దినపత్రిక కు ప్రశంసల జల్లు

రామాయంపేట, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్) ప్రతిరోజు ప్రజలు నడిచే రహదారిని అక్రమంగా ఆక్రమించుకోవడమే కాకుండా, ఏకంగా రహదారి పై ప్రహరీ కూడా కట్టిన విషయాన్ని సిరి తెలుగు దినపత్రికలో ప్రత్యేక కథనం రావడంతో సకాలంలో మున్సిపల్ అధికారులు స్పందించి, ఇంటి యజమానికి నోటీసులు జారీ చేయడంతో, నేరుగా ఆ ఇంటి యజమాని కట్టుకున్న ప్రహరీ గోడను కూల్చివేశారు. గురువారం నాడు సిరి తెలుగు దినపత్రికలో ఆక్రమణ దారులకు కోమ్ము కాస్తున్న మున్సిపల్ కమిషనర్, ప్రజా రహదారిపై కాంపౌండ్ వాల్ నిర్మాణం అంటూ ప్రత్యేక కథనం రావడం జరిగింది. ఈ ప్రత్యేక కథనానికి మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో పాటు పలువురు అధికారులు రహదారిని కబ్జా చేసిన ఇంటి వద్దకు వెళ్లి పరిశీలించారు. రామాయంపేట పట్టణములోని మల్లన్న కాలనీలో నివాసముంటున్న కస్తూరి రజిత భర్త యాదగిరి వారి ఇంటి పక్కనే ఉన్న ప్రభుత్వ రహదారినీ అక్రమంగా ఆక్రమించుకున్న విషయాన్ని తెలుసుకొని వారికి నోటీసులు జారీ చేశారు.

ఇంటి నిర్మాణానికి తీసుకున్న అన్ని రకాల అనుమతి పత్రాలను మూడు రోజుల్లో గా తమకు అందజేయాలని సూచించారు. ఇంటి పత్రాలను పరిశీలించిన అనంతరం చట్ట ప్రకారంగా తగు చర్యలు తీసుకుంటామని రవీందర్ తెలిపారు. అయితే ఈ లోపే ఆ ఇంటి యజమాని తాను ఆక్రమించుకున్న రహదారిని శుక్రవారం నాడు కూల గొట్టాడు. రహదారిని ఆక్రమించిన విషయంలో సిరి పత్రిక ప్రత్యేక కథనం ప్రచురించినందుకు ప్రజలు ఆ పత్రికకు ప్రశంసల జల్లు కురిపించారు. భవిష్యత్తులో కూడా అవినీతిపరులపై, కబ్జాదారులపై సిరి పత్రిక యాజమాన్యం ఇలాంటి కథనాలు రాయాలని ప్రజలు కోరారు.



# అర్ధరాత్రి దారుణ హత్య

- మద్యం మత్తులో భార్య కుమారుడ్ని
- ఇంట్లో వాడే వంట గ్యాస్ సిలిండర్ను ఓపెన్ చేసి
- చంపేస్తానంటూ భర్త శ్రీరాములు బెదిరించడంతో
- భార్య సబిత కుమారుడు భరత్ కర్రలతో శ్రీరాములు తలపై దాడి చేసి
- హత్య చేసిన నా ఘటన తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది





**తూప్రాన్ సెప్టెంబర్ 19 సిరి న్యూస్:** తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్లాంపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి సమయంలో హత్య ఘటన చోటుచేసుకుంది. ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన కొండాపురం శ్రీరాములు (50) దారుణ హత్యకు గురయ్యారు. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం కుటుంబంలో కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నట్లు తెలిసింది. ఘటన జరిగిన సమయంలో మృతుడు మద్యం సేవించి భార్య పిల్లలతో గొడవపడి వారిపై దాడికి పాల్పడటంతో పాటు ఇంటిలో ఉపయోగించే గ్యాస్ సిలిండర్ ఓపెన్ చేసి చంపుతానని బెదిరించినట్లు వారు తెలిపారు. ఈ క్రమంలో జరిగిన ఘర్షణలో భార్య సబిత, కొడుకు భరత్ కర్రతో శ్రీరాములపై దాడి చేయడంతో తలకు తీవ్ర గాయాలై మృతి చెందినట్లు ప్రాథమికంగా వెల్లడైంది. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐలు గంగరాజు జ్యోతి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు సంఘటన స్థలాన్ని తూప్రాన్ సిఐ వెంకటరాజ గౌడ్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్ పరిశీలించారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు పూర్తయిన తర్వాత వెల్లడిస్తామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ విధ్వంసం ప్రమాదకర స్థాయికి చేరింది. ఎక్కడ ఖాళీ ప్రదేశం కనిపించినా ప్లాస్టిక్ వ్యర్థాలు, కవర్లతో నిండిపోతోంది. ముఖ్యంగా సెలవు దినాల్లో బహిరంగ ప్రదేశాలు, పంట పొలాల గట్లపై మద్యం సేవించే కొందరు బాధ్యతారహితంగా ప్లాస్టిక్ గ్లాసులు, తినుబండారాల కవర్లను విచ్చలవిడిగా పారేస్తున్నారు. అంతటితో ఆగకుండా మద్యం సీసాలను పొలాల్లోనే పగలగొట్టడంతో వ్యవసాయ పనులకు వెళ్లే అన్నదాతల కాళ్లు తెగి తీవ్ర రక్తస్రావమవుతోందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. వేల సంవత్సరాలైనా నేలలో కరిగిపోని ఈ ప్లాస్టిక్ మహమ్మారి వల్ల భూగర్భ జలాలు ఇంకక, పంటలు పండక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో చెత్తకుండీలను ఏర్పాటు చేసి వ్యర్థాలను సేకరించేలా అధికార యంత్రాంగం రాష్ట్రవ్యాప్త కార్యాచరణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- సిరి న్యూస్, పాపన్నపేట్

## ప్రకృతిని రక్షించుకుందాం

ప్రకృతిని జయించడం మానవమాత్రులకు సాధ్యం కాదు.. ప్రకృతితో మమేకమై జీవించడమే ఏకైక మార్గం. ఇప్పటికైనా పాలకులు, ప్రజలు మేల్కొని పెద్దఎత్తున స్థానిక జాతుల మొక్కలను నాటి సంరక్షించాలి. చెరువులు, వాగుల ఆక్రమణలను తక్షణమే తొలగించి సహజ ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలి. ఒకసారి వాడి పారేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై పూర్తి నిషేధం విధించి, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవాలి. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో మొక్కల పెంపకం, పర్యావరణ స్పృహను పెంపొందించేలా ప్రత్యేక పాఠ్యాంశాలు అమలు చేయాలి. ప్రకృతికి మనం ఇచ్చే గౌరవమే రేపు మనకు రక్షణ కవచంగా నిలుస్తుందని, లేనిపక్షంలో భావితరాలకు మనుగడ కరువవుతుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.



# ప్రకృతిని విస్మరిస్తే విలయ తాండవమే!

## పర్యావరణాన్ని రక్షించకపోతే భారీ మూల్యం తప్పదు

- ఖాళీ ప్రదేశాలు, పంట పొలాల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు
- మద్యం సీసాలు పగలగొడుతుండటంతో అన్నదాతల తీవ్ర ఆవేదన
- వేల ఏళ్లు గడిచినా భూమిలో కరగని ప్లాస్టిక్ మహమ్మారి
- చెరువులు, వాగుల కబ్జాలతో ముంచెత్తుతున్న ఆకస్మిక వరదలు
- అడవుల నరికివేత, కొండల విధ్వంసంతో పర్యావరణ ముప్పు
- భూతాపం పెరిగి అకాల వర్షాలు, ఎండల తీవ్రతతో విలయం
- పాఠశాలల స్థాయి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంచాలి



## మారుతున్న వాతావరణ సమతుల్యత

ప్రకృతికి సహజ రక్షణ కవచాలుగా నిలిచే గుట్టలను, కొండలను రోడ్లు, మైనింగ్, కంకర క్వారీల పేరిట అడ్డగోలుగా తవ్వేస్తున్నారు. కొండల సహజ నిర్మాణం దెబ్బతినడంతో వర్షాకాలంలో భూమి పట్టుతప్పి కొండచరియలు విరిగిపడి ఊళ్లకు ఊళ్లే సమాధి అవుతున్నాయి. మరోవైపు కర్బన ఉద్గారాలు, ప్లాస్టిక్ దహనం కారణంగా వెలువడుతున్న విషవాయువులతో భూతాపం పెరిగిపోతోంది. ఫలితంగా మునుపెన్నడూ చూడని రీతిలో రికార్డు స్థాయి ఎండలు, రుతుపవనాలు తప్పి తీవ్ర కరువులు, క్షణాల్లో ముంచెత్తే క్లౌడ్ బరస్ట్‌లు, ఆకస్మిక తుపానులు మానవ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

## విపత్తుల వెనుక మానవ తప్పిదాలే..

ప్రకృతి సమతుల్యత దెబ్బతినడం వల్ల సంభవించే విపత్తులు కేవలం తాత్కాలిక నష్టాలతో ముగియడం లేదు. ఒక ఆకస్మిక వరద లేదా తుపాను వెళ్లిపోయిన తర్వాత నీటి మట్టం తగ్గవచ్చు.. కానీ ఆ విపత్తు మిగిల్చే ప్రాణనష్టం, నిరాశ్రయులైన కుటుంబాల రోదన, సర్వస్వం కోల్పోయిన రైతుల ఆవేదన ఎప్పటికీ తీరనివి. వేలాది పశుసంపద మృత్యువాత పడటం, రోడ్లు-వంతెనలు కొట్టుకుపోయి రవాణా, విద్యుత్ వ్యవస్థలు స్తంభించిపోవడం వల్ల సమాజంపై వేల కోట్ల రూపాయల ఆర్థిక భారం పడుతోంది. నేల తన సారవంతాన్ని కోల్పోయి రాబోయే తరాలకు విషాహారం మిగిలే ప్రమాదం పొంచి ఉంది.

## చెరువుల కబ్జా.. అడవుల నరికివేతతో..

అభివృద్ధి ముసుగులో జరుగుతున్న అడవుల నరికివేత భూమికి ఊపిరితిత్తులను లేకుండా చేస్తోంది. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించే చెట్లు నేలమట్టం కావడంతో వర్షపు నీరు నేరుగా ప్రవహించి పెను వరదలకు కారణమవుతోంది. మరోవైపు పల్లెలు, పట్టణాల్లో నీటి నిల్వలకు జీవనాధారమైన చెరువులు, కుంటలు, సహజ వాగులను రియల్ ఎస్టేట్ మాఫియా నిలువునా కబ్జా చేసింది. నాలాలను పూడ్చేసి భారీ భవనాలు నిర్మించడంతో భారీ వర్షాలు కురిసినప్పుడు నీరు వెళ్లే మార్గం లేక గ్రామాలు, కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. నీటి మార్గాన్ని మనిషి ఆక్రమిస్తే.. ఆ నీరు తన మార్గాన్ని తానే వెతుక్కుంటూ జనావాసాలను ముంచెత్తుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.







